7.7.1995 శుక్రవారం 12 పేజీలు సంపుటి:67 సంచిక:26 విడిప్రతి రూ. 2.00 లు Phone: 27354 Regd. No. HNL 18

జమీన్ రైతు

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి

తెలుగు ప్రభుత్వం కొసదాకా నిలుస్తుందా?

అనూహ్యమైన, అనితర సాధ్యమైన మెజారిటీతో అధికారంలోకి వచ్చిన తెలుగు దేశం ప్రభుత్వం, ఆరు నెలలు గడవక ముందే అర్ధాయుష్షుతో అంతరించి పోతుందేమోనన్న భయ సందేహాలను తనకు తానుగా సృష్టించు కొంటున్నది. ప్రతి పక్షాలే ఒక ప్రక్క 'పంచవర్షం సుఖీభవ' అని దీవిస్తుంటే అసలు మూల విరాట్ అయిన అన్నగారు మాత్రం అసెంబ్లీ రద్దు చేస్తానన్న ఓటిపలుకు పలుకు తున్నారు. విచిత్రాతి విచిత్రమైన, సిగ్గుతో చితికి పోవలసిన పరిస్థితి ఇది.

ఎన్టీఆర్‌కు ప్రతి పక్షాల నుంచి ఏ మాత్రం ప్రమాదం లేదు - కాంగ్రెస్ వాళ్ళు తలక్రిందుల తపస్సు చేసినా రానున్న ఐదేళ్లలో ఆయన తల వెంట్రుకలను కూడా కదిలించలేరు; ఎమ్మెల్యేల నుంచి ఎటువంటి చికాకూ లేదు. ఒక్క తెలుగు ఎమ్మెల్యేకూ ఎన్టీఆర్ ఎదురు నిలబడి మాట్లాడే ధైర్యం లేదు; మిత్ర పక్షాల నుంచి ఎలాంటి సమస్యా ఎదురు కాదు - అన్న భజన చేసుకొంటూ ఫైళ్లు చక్క బెట్టుకోవడం తప్ప, మరే ప్రమేయమూ పెట్టుకోని బుద్ధిమంతులు వారు; కేంద్రం నుంచి డేంజర్ సిగ్నల్స్ రావడం లేదు - పివి అటువంటి పిచ్చి పనులు చేసే వారు కాదు; జయలలిత వలె గవర్నర్ న్యూసెన్స్ లేదు - కృష్ణకాంత్ గారు పెద్ద మనిషి; ప్రజలలో

ఆడలేక అసెంబ్లీఓటిదని ఆడిపోసుకుంటే, రద్దు చేస్తానని బెదరిస్తే ఎవరికి నష్టం?

ప్రతికూల భావాలు వ్యక్తం కావడం లేదు - మూడు ఉపఎన్నికలూ గెల్చుకున్నది మొన్ననే కదా; అన్నగారి ఆరోగ్యం భేషుగ్గా వుంది - బ్రిటన్ పర్యటనలో పంచ కళ్యాణి గుర్రం వలె పరుగులు పెట్టారాయన. ఎన్టీఆర్‌కున్న సమస్యల్లా - అల్లుళ్లు, అర్ధాంగిల కీచులాటలే! తన స్వంత ఇల్లు తాను చక్కదిద్దు కోలేని బలహీనతతో, తన స్వంత కుటుంబీకులను తాను నిగ్రహించు కోలేని చేతకాని తనంతో మొత్తం ప్రభుత్వాన్నే అస్తవ్యస్తం చేస్తున్నారు ఎన్‌టి రామారావు. రాజకీయాలలో ఇంత నాయకులను మనమెప్పుడూ చూడలేదు, చూడబోము; కేవలం ఒకే

ఒక్క మహిళ అధికార దాహం, అవి తమకం ఇంత పెద్ద రాష్ట్రాన్ని, అ సుస్థిర ప్రభుత్వాన్ని అతలా కుత చేయడం, నమ్మశక్యం కాని నిజం.

తెలుగుదేశం రాజకీయా లక్ష్మిపార్వతి ఏ దుర్ముహూర్తంలో పా మోపిందో కాని, అది ఆ పార్టీ పతన అత్యంత వేగిర పరుస్తున్నది; ఎన్టీ జీవితంలోకి ఆమె కోరే ఏ ఉద్దేశ కాలూనిందో కాని, అది ఆర మహోజ్వల జీవన విధానాన్ని పాతాళానికి దిగజార్చి వేస్తున్నది. పట్ల ప్రేమను చంపుకోలేని, కోరికను కాదనలేని, ఆమె మనోభీష్

కొరవ 7 పేజీ

అర్ధాంగి కోరికపైనే ఉత్తర్వులు

చంద్రబాబుసందేహం

డిస్టిలరీలు, బ్రూవరీల వ్యవహారంతో లక్ష్మిపార్వతి, నారా చంద్ర బాబు నాయుడుల మధ్య జరుగుతున్న పోరు మరింత ముదిరి రచ్చకెక్కింది. రాష్ట్రంలోని డిస్టిలరీలు, బ్రూవరీల లైసెన్సుల్ని పునరుద్ధరించే మెమో మీద సంతకం చేసి ముఖ్యమంత్రి బ్రిటన్ వెళ్ళిపోయాక దీనిమీద పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం అయ్యింది. రాష్ట్రంలో మద్య పానం నిషేధించి, తిరిగి మద్యం ఉత్పత్తికి ప్రభుత్వం ఆమోదించడం వెనక పెద్ద ఎత్తున ముడుపులు చేతులు మారినట్లు కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. రాష్ట్రంలోని మహిళా సంఘాలు ముఖ్యమంత్రి నిర్ణయాన్ని ఆడి పోసుకున్నాయి. ముఖ్యమంత్రి తీసుకున్న ఏక పక్ష నిర్ణయం పట్ల మిత్ర పక్షాలు, శత్రు పక్షాలు ఉమ్మడిగా దాడి చేశాయి. దీనివల్ల తెలుగు దేశం పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం పరువు పోతోందన్న భయంతో ఆర్థిక మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆఘమేఘాల మీద లండన్‌లో వున్న రామారావును సంప్రదించి ఇక్కడి "పరిస్థితి" ని వివరించారు. వెంటనే లైసెన్సుల పునరుద్ధరణను నిలిపి వేయకపోతే పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం బయలు దేరే ప్రమాదం ఉందని చంద్రబాబు ముఖ్యమంత్రికి నచ్చ

చెప్పిన మీదట ఆయన మీ యిష్టం వచ్చినట్టు చేసుకోండని గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దానితో చంద్రబాబు నాయుడు వెంటనే అస్మదీయ మంత్రి గణాన్ని పోగేసి వారి అభిప్రాయాలు తీసుకున్నాడు. ఆ తర్వాత ఎక్సైజ్ మంత్రి దేవేందర్ గౌడ్‌ను పిలిపించి ముఖ్యమంత్రి గారి అభిప్రాయాన్ని తెలియ జేశారు. దేవేందర్ గౌడ్ వెంటనే స్పందించక, ఎందుకైనా మంచిదని బ్రిటన్‌లో వున్న రామారావుతో నేరుగా మాట్లాడి లైసెన్సులు పునరుద్ధరించే మెమోను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు.

అభ్యంతరం లేవనెత్తారు "రామారావు తప్పు చేసే వాడు, చంద్రబాబు సరిదిద్దే వాడన్న" అభిప్రాయం కలిగించి రాజకీయ లబ్ధి పొందాలని చంద్రబాబు తాపత్రయ పడుతున్నాడని లక్ష్మిపార్వతి వర్గీయులు బహిరంగ విమర్శలకు దిగారు. నిజానికి ఎన్టీఆర్ తీసుకున్న నిర్ణయం రాష్ట్రాభి వృద్ధికి, చక్కెర పరిశ్రమకు, రైతులకు ఎంతో మేలు చేకూరుస్తుందని, చంద్రబాబు చర్యల వల్ల ఎన్టీఆర్ ప్రతిష్టతో పాటు రాష్ట్రాభివృద్ధి కుంటు పడుతుందని ముద్దు కృష్ణమ నాయుడు బహిరంగంగా

ఏప్రెల్ 28వ తేదీన హైకోర్టు తీర్పు చెప్పింది. దీని పై రాష్ట్ర ప్రభుత్వానికి అభ్యంతరం వుంటే జూన్ 17వ తేదీ లోగా సుప్రీం కోర్టులో లీవ్ పిటీషన్ దాఖలు చేసుకోవచ్చని చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వం దీనిపై తర్జన భర్జన జరిపింది. ఇటీవలి మంత్రి వర్గ సమావేశంలో కూడా దీని పై చర్చ జరిగింది. ఒకరిద్దరు మినహా అందరూ లైసెన్సుల పునరుద్ధరణకు తలలూపారట. సెమీ ఫెర్మెంటేషన్ చేసిన ఆల్కహాల్‌ను ఇతర రాష్ట్రాలకు పంపితే రాష్ట్రంలో మద్యం ఉత్పత్తి జరగ కుండా జాగ్రత్త

ఎన్టీఆర్ పరువు తీసేకుట్ర

లక్ష్మిపార్వతిఆరోపణ

ఉత్పత్తికి అనుకూలంగా హైకోర్టు తీ ఇచ్చింది. చట్టంలో మద్య నిషే ప్రస్తావన మినహా మద్యం ఉత్ప చేయరాదని పేర్కొనలేదు. ఎన్టీ బ్రిటన్ నుంచి తిరిగి వచ్చాక, మద ఉత్పత్తిని నిషేధించే సమగ్రమై ఆర్డినెన్సు జారీ చేయనున్నట్లు ప్రభు ప్రతినిధి ఒకరు ప్రకటించారు. కా చట్టంలోని లోపాలను అఖిల సమావేశంలో చర్చించి, సమగ్రమై మార్పులు చేర్పులు చేస్తే బాగుండేద ముందు జాగ్రత్త లేకుండా ప్రభుత ఒంటి కాలితో విధాన నిర్ణయా తీసుకుంటోందని మిత్ర లంటున్నాయి.

అత్త, అల్లుడి పోరును చురుకెక్కించిన మద్యం కిక్కు!

మెమో రద్దుకు దారి తీసిన సీన్‌లో చంద్రబాబు నాయుడు ప్రధాన పాత్రధారి కావటం ఆయన జరిపిన సమావేశాల వివరాలు ఎప్పటి కప్పుడు పత్రికల్లో పతాక శీర్షికల్లో "లీక్" అవటం లక్ష్మిపార్వతి వర్గీయులకు నచ్చలేదు. వెంటనే వారు లండన్‌లో వున్న మేడమ్‌ను సంప్రదించి చంద్రబాబుకు గొయ్యి తవ్వే కార్యక్రమంలో నిమగ్న మయ్యారు.

ముఖ్యమంత్రి ఆమోదించిన మెమో సదుద్దేశాల్ని గురించి ప్రజలకు, ప్రతి పక్షాలకు వివరించ కుండా ఎన్టీఆర్ తప్పు చేసినట్లు రంగు పూసి తామే మెమోను రద్దు చేయించామని చంద్రబాబు, ఆయన వర్గీయులు ప్రచారం చేసుకోవడం వింతగా వుందని లక్ష్మిపార్వతి గ్రూపు ప్రధాన సైనికుడు గాలి ముద్దు కృష్ణమ నాయుడు

చెబుతున్నాడు. రాష్ట్రంలో మద్య నిషేధం వల్ల చక్కెర ఫ్యాక్టరీల్లో పేరుక పోతున్న మొలాసిస్‌ను వినియోగించు కునేందుకు వాటి ఆధార పరిశ్రమల్ని స్థాపించాలన్న లక్ష్యంతోనే ఎన్టీఆర్ దూరదృష్టితో ఈ నిర్ణయం తీసుకున్నారని ఎక్సైజ్ మంత్రి దేవేందర్ గౌడ్ కూడా ప్రకటించడాన్ని లక్ష్మిపార్వతి వర్గీయులు పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. ముఖ్యమంత్రి బ్రిటన్ నుండి తిరిగి వచ్చే వరకు వేచి వుండి ఆ తర్వాత మంచి చెడులు చర్చించి నిర్ణయం తీసుకుంటే బాగుండేదని, అలా కాకుండా చంద్రబాబు తీసుకున్న చొరవ వల్ల ఎన్టీఆర్ పరువు మంట కలిసి పోయిందని వీరు గుండెలు బాదు కుంటున్నారు.

మెమో వెనుక కథ

డిస్టలరీలు, బ్రూవరీలు లైసెన్సుల్ని పునరుద్ధ రించాలంటూ

పడవచ్చని ఇరువురు మంత్రులు సూచించారట. దీని పై ఎటువంటి నిర్ణయం తీసుకోకుండామంత్రి వర్గ సమావేశం ముగిసింది. ఆ తర్వాత బ్రిటన్ వెళ్ళే ముందు ఎన్టీఆర్ వెనకా ముందు ఆలోచించ కుండా ఎవరినీ సంప్రదించ కుండా మద్యం ఉత్పత్తిని అనుమతించే సంతకం పెట్టారు. ఎన్టీఆర్ నిర్ణయం వెనుక ఆయన అర్ధాంగి పాత్ర వుందని చంద్రబాబు వర్గీయులు పని గట్టుకొని ప్రచారం చేస్తున్నారు. గతంలో మద్య నిషేధం సమయంలో రాష్ట్రంలో కనీసం బీరును అనుమ తించాలని లక్ష్మిపార్వతి చేసిన సూచనను వీరు ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నారు.

చట్టంలో లొసుగులు

మద్యపాన నిషేధం చట్టంలోని లొసుగుల కారణంగానే రాష్ట్రంలో మద్యం

మరి మొలాసిస్ ఏంచేస్తారు!

రాష్ట్రంలోని డిస్టిలరీ బ్రూవరీల లైసెన్సుల్ని పున రుద్ధరిం కూడదన్న నిర్ణయం వల్ల చక్కె ఫ్యాక్టరీల్లో ఉత్పత్తి అయ్యే మొలాసిస్ ఏం చేస్తారన్నది ఇప్పుడు సమస్య తయారైంది. ఈ సీజన్‌లో 90 లక్ష టన్నుల చెరకును గానుగ ఆడించా వచ్చే అక్టోబర్ నెల నుంచి తిరిగి చెర

కొరవ 11 పేజీలో

27 వేల కోట్ల అప్పులు ఎగనామం

పెద్ద కంపెనీలు బ్యాంకులను నిలువునా ముంచాయి!

భారతదేశంలో పెద్ద పెద్ద ...ామిక సంస్థలు ఎగ్గొట్టిన అప్పుల ...త్తం వింటే గుండె పగులు తుంది ... అంచనా ప్రకారం ఈ ఏడాది మార్చి ...ి నాటికి వివిధ బ్యాంకులు, ఆర్థిక ...స్థలకు ఈ కంపెనీలు ఎగనామం ...న అప్పుల మొత్తం 27 వేల కోట్లని ...నా. లిక్కర్ సామ్రాట్‌గా ...గొందుతూ, విదేశాలలో సైతం పలు ...శ్రమలు స్థాపించి, మల్టీ నేషనల్ ...పెనీగా తన సంస్థలకు గుర్తింపు ...న మెక్‌డొవెల్స్ మద్యం ...ారీదారు విజయ మాల్యా; దేశంలోని పెద్ద పారిశ్రామిక సంస్థలలో ...గా గుర్తింపు పొంది, విమానాలు ...ం నడుపుతున్న మోడీలు; ఈ ...కే చెందిన కనోరియాలు, ఛబ్రియా, ...చంద్ తదితర గ్రూప్ కంపెనీలు ... అప్పులు కట్టడం మానేసిన వారి జాబితాలో వున్నాయి. కోటి రూపాయలు, అంతకు పైన బాకీలున్న వారి మొత్తాలు కూడితే వచ్చిందే ఈ సంఖ్య. కొందరు కేంద్ర మంత్రులు, రాజకీయ నాయకులు సైతం ఈ జాబితాలో చేరి వున్నారు.

ఈ పెద్ద పెద్ద సంస్థలు బ్యాంకులకు ఇంతింత భారీ సంఖ్యలో బాకీలున్నా వారు స్థాపించే కొత్త పరిశ్రమలకు అప్పులివ్వ డానికి పలు ఆర్థిక సంస్థలు పోటీ పడుతుంటాయి. కొత్త అప్పులు తీసు కోవడానికి వారెప్పుడూ ఇబ్బంది లెదుర్కోరు.

చిన్న తరహా పరిశ్రమలు, రైతులు తీసుకొనే పంట రుణాలు, ఇతర చిల్లర మల్లర అప్పుల వసూలుకు కాబూలీ వాలాల వలె కష్టపడే బ్యాంకు అధికారులు ఈ పెద్ద కంపెనీల అప్పులు తిరిగి రావని తెలిస్తే, చాలా సింపుల్‌గా రైట్ ఆఫ్ చేసేస్తాయి. దేశంలోని వివిధ బ్యాంకులు ఇట్లా రైట్ ఆఫ్ చేసిన అప్పుల మొత్తం 40 వేల కోట్లని అంచనా. బ్యాంకులు చేసే మరొక విచిత్రం - ఈ లెక్కలను తమ బ్యాలెన్స్ షీట్లలో చూపకుండా దాచి పెట్టడం.

పారిశ్రామిక సంస్థల నుంచి అప్పులు దండడానికి కేంద్ర ప్రభుత్వం ఇటీవల నెలకొల్పిన ప్రత్యేక ట్రిబ్యునళ్ళు కూడా ఆశించినంత వేగంగా పని చేయడం లేదు. ఇన్‌కంట్యాక్స్ డిపార్ట్ మెంట్ వాళ్ళు తమకు అధిక ... త్తాలలో పన్ను బాకీ పడిన ప్రముఖుల పేర్లు ప్రకటించినట్లు, బ్యాంకులు సైతం తమ రాని బాకీల వివరాలు పత్రికలలో ప్రచురిస్తే - చాలా కంపెనీల నిజ స్వరూపాలు షేర్ హోల్డర్లకు అర్థమౌతాయి. దీనివల్ల బ్యాంకు అప్పుల ఎగవేత కూడా తగ్గుతుంది.

బదలా విధానానికి ఆర్థిక శాఖ అనుమతి

క్యారీ ఫార్వర్డ్ విధానాన్ని ప్రవేశ పెట్టడానికి అనుమతిస్తూ కేంద్ర ఆర్థిక శాఖ నిర్ణయం తీసుకొన్నదని విశ్వసనీయ వార్త. ఎప్పటి నుంచి ఈ విధా...న్ని మొదలు పెట్టాలన్న నిర్ణయం సెబి తీసుకోవలసి వుంటుంది. సెబి అధికారులు మాత్రం ఈ విషయంలో ఆర్థిక శాఖ నుంచి తమకే సమాచారమూ అందలేదని చెప్తున్నారు.

రాజన్‌పిళ్ళై అరెస్ట్

బిస్కట్ల వ్యాపారంలో తిరుగులేని పారిశ్రామికుడుగా వెలుగొందిన రాజన్ పిళ్ళైను సిబిఐ అరెస్ట్ చేసి, తీహార్ జైలుకు పంపింది. పలు రకాల మోసాలు, ఆర్థిక చట్టాల అతిక్రమణలకు పాల్పడి నందుకు సింగపూర్ కోర్టు రాజన్ పిళ్ళైకు 14 సంవత్సరాల జైలు శిక్ష విధించింది. దాన్ని తప్పించు కోవడానికి ఆయన అక్కడ నుంచి పారిపోయి వచ్చేశారు. సింగపూర్ ప్రభుత్వం ఆయన్ను తిరిగి అప్పగించమని కోరుతున్నది.

తలకు మించిన రుణభారం-బడ్జెట్‌లోటు పెరగలేదన్న అబద్ధం!

ఒక వంక పారిశ్రామిక సంస్థలు ... వేల కోట్ల రూపాయల అప్పులను సులభంగా సాధించి, సునాయాసంగా ఎగ్గొట్ట గల్గుతుంటే, ఇంకొక ప్రక్క కేంద్ర ప్రభుత్వం చాలినంత అప్పు పుట్టక గిజగిజ లాడిపోతున్నది. కేంద్ర ప్రభుత్వం సాధారణంగా నిధుల సమస్య తలెత్తినప్పుడు ప్రజల నుంచి, ఎల్‌ఐసి, జిఐసి వంటి సంస్థల నుంచి అప్పులు స్వీకరిస్తుంది. కానీ ఇటీవల ఈ రుణ సేకరణ అనుకున్నంత సులభంగా వీలుకావడం లేదు. కేంద్రం కూడా ఎందువల్లో విపరీతంగా అప్పులు చేస్తూ పోతున్నది. అప్పు దొరకడం కష్టమయ్యే కొద్దీ ప్రైవేటు వ్యక్తుల వలె వడ్డీ పెంచు కొంటూ పోతున్నది. గత మూడు నెలల్లోనే కేంద్ర ఆర్థిక శాఖ 5 సార్లు అప్పు కోసం ప్రయత్నించింది. ఎంత ప్రయత్నించినా 6800 కోట్ల రూపాయలకు మించి అప్పు పుట్టలేదు.

> **కేంద్రప్రభుత్వానికి మార్కెట్‌లో అప్పు పుట్టడం లేదు; రోజులునెట్టాలంటే 23 వేల కోట్లు కావాలి; ఎక్కడి నుంచి తెస్తారు?**

దానితో జూన్ 6 తేది విడుదల చేసిన తాజా ప్రకటనలో 14 శాతం వడ్డీ ఆఫర్ చేశారు. అంత పెద్ద వడ్డీ ఇస్తానన్నా వెయ్యి కోట్లకు మించి దండలేక పోయారు. తిరిగి జూన్ 22 తేది 13.8 శాతం వడ్డీతో, ఏడేళ్ళలో తిరిగి చెల్లించే షరతు పై అప్పులు కోరితే, 805 కోట్లకు మించి రాలేదు.

ఈ గడ్డు పరిస్థితిని తట్టు కోవడానికి ప్రభుత్వం, రిజర్వు బ్యాంకు నుంచి పెద్ద మొత్తాలు తీసుకొంటున్నది. ఈ ఏడాది ఏప్రెల్‌లో 10568 కోట్లు, మేలో 12425 కోట్లు రిజర్వు బ్యాంకు నుంచి స్వీకరించారు. గత ఏడాది ఇదే

కొరవ 11 పేజీలో

మంచి పరిశ్రమ-పెట్టుబడి పెట్టవచ్చు!

నాణ్యమైన ముడి రాగి తయారు చేసే ప్రైమ్ మెటల్స్ లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూ విడుద లైంది. స్వచ్ఛమైన రాగి లోహాన్ని వీరు తయారు చేస్తారు. ఇప్పటి వరకు రాగిని మనం దిగుమతి చేసు కొంటున్నాం. దేశంలో రాగి ఉత్పత్తి చాలా తక్కువ; డిమాండ్ ఎక్కువ. ఏడాదికి రెండు లక్షల టన్నుల అవసరం వుంటే కేవలం 50 వేల టన్నులు మాత్రమే ఉత్పత్తి అవుతున్నది. ఈ కంపెనీ ఇప్పుడు 1200 టన్నుల రాగి ఉత్పత్తి చేయబోతూంది. అందువల్ల మార్కెటింగ్ చాలా సులభం.

ఒక టన్ను రాగి తయారు చేయడానికి 45 వేలు ఖర్చవు తుందని కంపెనీ అంచనా. అమ్మకం విలువ లక్ష రూపాయల వరకు వుంటుందని వీరు అంచనా వేశారు. అయితే ఇప్పుడు అంత ర్జాతీయ మార్కెట్‌లో రాగి ధరలు అపరిమితంగా పెరిగి పోయాయి. లక్షా 30 వేల వరకు వుంది టన్ను ధర. అంటే కంపెనీ అంచనా టన్నుకు 30 వేలు అదనపు రాబడి అన్నమాట. ఈ తేడాను బట్టి, కంపెనీ అధికంగా లాభా ర్జించ గలదన్న నమ్మకం కల్గుతున్నది.

> **ప్రైమ్ మెటల్స్ పబ్లిక్ ఇష్యూ!**

5 కోట్లా 80 లక్షల మొత్తం పెట్టుబడి వ్యయంలో ఆంధ్రా బ్యాంకు 75 లక్షల రూపాయల టర్మ్‌లోన్ ఇచ్చింది. కోటి 60 లక్షలు ప్రమోటర్లు సమ కూరుస్తున్నారు. 15 లక్షలు సబ్సిడీ మిగిలిన 330 లక్షలకు పబ్లిక్ ఇష్యూ విడుదల చేశారు.

రాగి ఉత్పత్తులు అంటే కోర్ ఇండస్ట్రీ క్రింద లెక్క. సరైన సాంకేతిక పరిజ్ఞానం వీరికి వుంది కాబట్టి, ఈ పరిశ్రమ లాభ దాయకంగా వుంటుందని చెప్పవచ్చు. పెట్టుబడి పెట్ట గలిగిన వారికి మంచి షేరు ఇది.

ఐడిబిఐ షేరు-దీర్ఘకాలంలో మేలు

ఐడిబిఐ పబ్లిక్ ఇష్యూ విడుదలైంది. షేర్ మార్కెట్ కష్ట కాలంలో, ఎగుడు దిగుడు బాటలో నడుస్తున్నప్పుడు 2184 కోట్ల మెగా ఇష్యూ విడుదల చేయడం సాహసం క్రిందే లెక్క.

తన ఆర్థిక పరిస్థితి గురించి ఐడిబిఐ చాలా నమ్మకమైన మాట చెప్తున్నది. తమ దగ్గర అప్పు తీసుకొన్న వారిలో 92 శాతం మంది సక్రమంగా తిరిగి చెల్లిస్తున్నారన్న ప్రకటన ఇందులో ముఖ్యమైనది. 1992 - 95 లో ఐడిబిఐ 611 కోట్లు నికర లాభం ఆర్జించింది. 93 - 94 లో ఇది 796 కోట్లకు పెరిగింది. ఈ ఆర్థిక సంవత్సరంలో 4770 కోట్ల ఆదాయం పైన, 1067 కోట్ల రూపాయల పన్ను చెల్లింపు తర్వాత ఆదాయం ఆర్జించింది. ఇపిఎస్ రు. 15.30 ను. పిఇ రేషియో 8.5. ఈ లెక్కల ప్రకారం ఐడిబిఐ ఆర్థిక పరిస్థితి బాగా వున్నట్లు లెక్క.

తాత్కాలిక లాభం చూస్తే ఈ షేరు కొనడం వల్ల పెద్ద లాభం వుండదు. కనీసం 1996 ఏప్రెల్ వరకు

కొరవ 11 పేజీలో

కొత్త కలయికలు

రానున్న పార్లమెంట్ ఎన్నికలలో వివిధ ప్రతిపక్ష పార్టీలను కలుపుకొని పోటీ చేయాలన్న ఆలోచన కాంగ్రెస్ నేతలలో కలిగిందని వార్తలు వస్తున్నాయి. నూట పదేళ్ల కాంగ్రెస్ చరిత్రలో ఎప్పుడూ జరగని రాజకీయ సంఘటన ఇది.

ఎప్పుడూ జరగక పోయినా ఇప్పుడు జరిగి తీరాలి. జాతీయత అనేది పేరులో తప్ప, పలుకుబడిలో కోల్పోయిన దుస్థితిలో వుంది కాంగ్రెస్ ఇప్పుడు. రాజీవ్ గాంధి మరణం తర్వాత కాంగ్రెస్ ఎదుర్కొంటున్న నాయకత్వ సమస్య అంతింత కాదు. దేశం మొత్తం సంగతి అటుంచండి, కనీసం ఒక ప్రాంతంలో నాయకుడిగా గుర్తింపు పొంది, జనాకర్షణ కలిగిన వ్యక్తే కాంగ్రెస్‌లో మిగిలి లేరు. కేంద్రంలో అందరు మంత్రులుంటె, ఒక్క రంటే ఒక్కరికి కూడా జనాన్ని ఆకర్షించే విద్య తెలియదు. సీనియర్ నాయకులుగా జగన్నాథ మిశ్రా, అంతూలే, సీతారాం కేసరి, బలరాం జక్కర్, ప్రణబ్ ముఖర్జీ వంటి పెద్దలందరూ గాలి వాటున పార్లమెంటుకు గెల్చి వచ్చిన వారే. తప్ప, గాలి వాలు తప్పితే అడ్రసు దొరకని వారు. సాక్ష్యాత్తు ప్రధాన మంత్రి శ్రీ పివి నరసింహా రావు గారి పరిస్థితీ అంతే! తన వ్యక్తిగత పలుకుబడితో, జనాదరణతో ఓట్లు వేయించుకొని గెలువ గల్గిన నియోజక వర్గం దేశమంతా వెదికినా కన్పించదు. శరద్ పవార్, మాధవ రావు సింధియా వంటి ఒకరిద్దరు తప్ప మరెవ్వరూ జనం నాయకులు కాదు.

ఇటువంటి పరిస్థితులలో పార్లమెంట్ ఎన్నికలలో స్వంతంగా పోటీ చేసే కంటే తమ విధానాల కనుకూలమైన పార్టీలతో పొత్తు కలిపి పోటీ చేయడం కాంగ్రెస్‌కు క్షేమ దాయకం. విడిగా పోటీ చేస్తే పార్లమెంట్‌లో మెజారిటీ సంగతి దేముడెరుగు - కనీసం పెద్ద పార్టీగా నిలదొక్కుకొనే అవకాశమూ లేదన్నది స్పష్టం. గత రెండు మూడేళ్లలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలు, పార్లమెంట్ ఉప ఎన్నికల ఫలితాలు పరిశీలిస్తే ఈ విషయం స్పష్టమౌతుంది. 139 సీట్లున్న ఉత్తర ప్రదేశ్, బీహార్ రాష్ట్రాలలో కాంగ్రెస్‌కు పచ్చి మంచి నీళ్లు పుట్టడం లేదు. ఆంధ్ర ప్రదేశ్, కర్నాటక, తమిళ నాడు, గుజరాత్, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాలలోనూ కాంగ్రెస్‌కు విజయావకాశాలు లేవు. అర్జున్ సింగ్ వెళ్లి పోయిన తర్వాత మధ్య ప్రదేశ్ ఎట్లా వుంటుందో వూహించలేము. ముప్పాతిక భాగం పార్లమెంట్ సీట్లున్న రాష్ట్రాలలో విజయావకాశాలు లేవని తెలిసీ, స్వతంత్రంగా పోటీ చేయడమంటె అది వృధా ప్రయాస అవుతుంది తప్ప తెలివైన నిర్ణయం కాదు.

తమిళనాడులో ఎఐఎ డిఎంకె, ఉత్తర ప్రదేశ్‌లో బిఎస్‌పి, బీహార్‌లో జనతాదళ్‌లతో సర్దుబాట్లు చేసుకొని పోటీ చేయాలన్నది ఆలోచన. రామకృష్ణ హెగ్డే, చంద్రశేఖర్ వంటి సీనియర్ నాయకులను కాంగ్రెస్‌తో కలుపుకు పోవాలన్న ఆలోచనా వుంది. లౌకిక, ఫెడరల్ రాజ్యాంగ విధానాలను విశ్వసించే ఏ రాజకీయ పార్టీ లేదా నాయకుడితో చేతులు కలిపి, ఎన్నికలలో పోటీ చేయడానికి కాంగ్రెస్‌కు అభ్యంతరం వుండ వలసిన అగత్యం లేదు.

విశాల జాతీయ ప్రయోజనాల దృష్ట్యా ఆలోచిస్తే- ఇటువంటి విషయాలలో ఏకభావం కల్గిన వారంతా సమైక్యమై సుస్థిర ప్రభుత్వం నెలకొల్ప వలసిన అవసరం ఎంతైనా వుంది. వీరిలో ఏ మాత్రం అనైక్యత పొడ చూపినా అధికారం తన్నుక పోవడానికి బిజెపి

జమీన్‌రైతు

కాచుకొని వుంది. మత పరమైన ఉద్రేకాలతో, ఛాందసత్వంతో ప్రజలను విడదీసి పరిపాలించాలనుకునే బిజెపి అధికారంలోకి వస్తే దేశం చాలా నష్ట పోవలసి వుంటుంది. ఆర్థిక సంస్కరణలు ఇప్పుడిప్పుడే సత్ఫలితాలు నిస్తున్న సమయంలో వాటికి వ్యతిరేకమైన బిజెపి గద్దెనెక్కితే దాని పరిణామాలు ఘోరంగా వుంటాయి. ఎన్‌రాన్ విద్యుత్ ప్రాజెక్ట్ విషయంలో వారి వైఖరి వల్ల విదేశీ పెట్టుబడి దారులు ఇప్పటికే హడలి చస్తున్నారు. బిజెపి ఢిల్లీ పీఠమెక్కితే, వారందరూ తమ పెట్టెలు సర్దుకొని తిరిగి వెళ్లిపోతారు.

పార్లమెంట్ ఎన్నికలలో వివిధ పార్టీల సహకారం తీసుకోవాలను కుంటె ఆయా రాష్ట్రాలలో శాసన సభకు సంబంధించి కాంగ్రెస్ చాలా త్యాగాలు చేయవలసి వుంటుంది. ఒక రకంగా చెప్పాలంటె, రాష్ట్ర ప్రభుత్వాలు వారికి అప్ప చెప్పి, ఢిల్లీ అధికారంతో సంతృప్తి పడవలసి వుంటుంది. దీనికి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సమ్మతిస్తారా? వారు ప్రతిఘటిస్తే కాంగ్రెస్ ఎక్కడి కక్కడ ముక్క చెక్కలై తన ఉనికినే కోల్పోయే ప్రమాదం వుంటుంది కదా?

ఈ విషయంలో ఇంకా లోతైన చర్చలు, సాధ్యా సాధ్యాల పరిశీలన జరగ వలసివుంది.

జమీన్‌రైతు

6.7.1945

వెల: 0-1-6 పేజీలు:8

పల్లెటూళ్లు

ఇందుకూరుపేటఆసుపత్రి

మా డాక్టరు 3 వారాల నాడు [illegible] పేదలను బాధిస్తున్నవి. వచ్చిన రోగులు వచ్చినట్లే వారికి బుద్ధి చెపుతున్నారు. ఓ ప్రభుత్వమా! త్వరగా మరొక డాక్టరును పంపకపోతే మా గతి ఎట్లానయ్యా.

రాపూరు బస్

1తేది బస్ ఖాళీ వుంటే గాదనగా రంగారెడ్డి, మస్తాం పెంచెలురెడ్డి వగైరాలు ఎక్కి కూర్చున్నారు. కండక్టరు వచ్చి వీళ్లను చెయి బట్టి లాగి గుంజి బైటకు తోసివేసినారు. ఏమయ్యా అంటె, మాకు చాగణంలో ప్యాసింజర్లున్నారు వాళ్ల నెక్కించు కోవాలనీ, అసలు మా యిష్టం మీదేందని, ఈ బండి టపాల నుదప్పు మనుష్యులను యెక్కించు కోనక్కరలేదనీ, ఏమేమో శకండం శాస్త్రి బడుతూ నెల్లూరు ప్యాశింజర్లను మాత్రం ఎక్కించుకొని కాలిగా పోయినాడు. ఈ కథంగా నిజమో, అబద్ధమో కావాలంటె మునసబు, కరణాన్ని ఉగండి చూస్తున్నారు. అధికార్లు మందలించక పోతే మా గతి ఎట్లా స్వామీ!

విజిటబుల్ ఘీ

విజిటబుల్ ఘీ తయారు చేయుటకు హైడ్రోజ్ నేషన్ ప్లాంటుకు మన రాష్ట్రంలో కోరిన 7 మందిలో మన ఉక్కవరపు రామిరెడ్డి గారి అల్లుడు టి.ఎన్. రఘునాధరెడ్డి గారికి ప్రథమ దిగుమతి లైసెన్సు వచ్చినది. కాటపాడిలో దీన్ని స్థాపిస్తారు. దీనివల్ల డాల్డా, వనస్పతి, మాదిరే విజిటబుల్ ఘీ తయారు చేయుదురు.

చిల్లకూరు

20తేది నుండి కలరా ప్రారంభ మైంది. రావడమే కుటుంబాలను లేవదీసింది. కొందరు [illegible] యెత్తి వేసే దిక్కె [illegible] బోయింది. ప్రజలు భీతిల్లి ఎక్కడి వారక్కడ పారిపోయారు. [illegible] నుండి పెద్దన్న వచ్చి [illegible] మందు మాకు చూచి [illegible] జాగుజేసి భీతిని తొలగించి ఆయుశస్సుల పాటుబడ్డాడు. [illegible] చేస్తున్నాడు గూడ [illegible] పెద్దన్నకు [illegible] లొచ్చారు. [illegible] భయపడి, ముక్కు మూసికొని పరారు చిత్తగించారు.

50 ఏళ్ళ క్రితం ఈ వారం

నెల్లూరుముచ్చట్లు

అర్.రామమూర్తిగారు
స్పెషల్ డి.సి.టి.ఓ.
C/o. సుందరయ్య
మకాం సింగరాయకొండ

అర్యా!

తామేమో పుసిక్కి మంటె శింగరాయ కొండకు కమాన్ వెళ్తున్నారు. నెల్లూరు విషయాలే ఎత్తు కోవడం లేదు, దయచేసి తిరుగా నెల్లూరు మీద తమ దృష్టి బరపాలని ప్రార్థించుచున్నాము తరువాయి 10వ పేజీలో

ధరలిట్లా కొండెక్కి కూర్చుంటే సగటు మనిషి బ్రతికేదెట్లా?

జనవాణి

నిత్యావసర వస్తువుల ధరలు ప్రస్తుతం కొండెక్కి కూర్చొని వున్నాయి. పెరిగిన ధరలతో సామాన్య మానవుడు ఇటు బ్రతకలేక అటు చావలేక పోతున్నాడు. రెండు రూపాయలకు కిలో బియ్యం ఇస్తున్నానని ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు చెబుతున్నా ఈ పథకం వల్ల చాలా కొద్ది మందికి మాత్రమే ప్రయోజనం చేకూరుతున్నది. 5 మంది కుటుంబ సభ్యులుండే వారికి తలసరి 5 కిలోల బియ్యం ఏ మాత్రం సరిపోవు. ఓపెన్ మార్కెట్‌లో కేజీ బియ్యం కొనాలంటె 12రూపాయల పై బడి ధర పలుకుతున్నది. మినపపప్పు కేజీ ధర 34 రూ. మిరప కాయలు 48రూ. నూనె 44 రూ. కందిపప్పు 30 రూపాయలు ధర పలుకు తున్నాయి. ఉప్పు కూడా కేజీ ధర 4 రూపాయలకు చేరుకొని వుంది. కాఫీ పొడి కేజీ 144 రూపాయలు అవడం వల్ల కాఫీ త్రాగే అలవాటును సామాన్యులు మర్చి పోవాల్స వస్తుంది! పాల ధర కూడా తన వంతుగా 9 రూపాయ లయ్యింది. కూరగాయల మార్కెట్‌కు వెళితే ఏ రకం కూడా పది రూపాయలకు తక్కువ దొరకడం లేదు. అధిక ధరల నియంత్రణను ప్రభుత్వం పట్టించు కోవడం లేదు. ఇదే ధోరణి కొనసాగితే సామాన్య మధ్య తరగతి కుటుంబాల వారు రెండు పూటలా తిండి తినడం గగన కుసుమ మయ్యేట్లుంది

నెల్లూరు -జె.పాలిరెడ్డి

నెల్లూరు మునిసిపాలిటీ గతమెంతో ఘనం!

గతంలో నెల్లూరు మునిసిపాలిటీ రాష్ట్రంలోనే ఉన్నత మైనదిగా పేర్గాంచింది. స్వర్గీయ ఏసి సుబ్బారెడ్డి గారు మునిసిపల్ ఛైర్మన్‌గా వున్నప్పుడు ప్రజా సౌకర్యాలను దృష్టిలో వుంచుకొని ఎన్నో కార్యక్రమాలు చేపట్టి, ప్రజా మన్ననలు పొందారు. వేసవి కాలంలో ప్రతి దినం సాయంత్రం ట్యాంకుల ద్వారా వీధులలో నీరు చల్లించి వేసవి తాపం నుండి ఉపశమనం కల్గించేవారు. పాఠశాలల్లో సౌకర్యాలు మెరుగు పరచి, ఉత్తమమైన ఉపాధ్యాయులను ఎంపిక చేసి, విద్యా ప్రమాణాలు కాపాడేవారు. ఆయుర్వేద, ప్రసూతి వైద్యశాలల్లో కావలసిన మందులను ఏర్పాటు చేసినారు. ప్రతి దినం రెండు పూటలా వీధులు శుభ్రపరిచే వారు. 24 గంటలూ కొళాయిల ద్వారా నీటి సరఫరా వుండేది. అందువల్లే ఏసి సుబ్బారెడ్డి గారు

తరువాయి 8 పేజీలో

రోడ్లమంత్రి ఆశ్చర్యం!

నెల్లూరుకు బైపాస్ రోడ్డు లేదంటే వింతగా వుంది?

జొన్నవాడ వద్ద పెన్నా నది పై నిర్మించిన కామాక్షి తాయి వంతెనను ప్రారంభించను రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి సి.హెచ్. అయ్యన్న పాత్రుడు 2వతేది నెల్లూరు వచ్చారు. చక్కెర మంత్రి నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఇంట్లో పత్రికల వారితో మాట్లాడా రాయన. చిన్న పట్టణాలలో సైతం బైపాస్ రోడ్లు వున్నాయని నెల్లూరుకు లేకపోవడం చూసి ఆశ్చర్య పోయినట్లు చెప్పారు. టౌన్‌లో బైపాస్ రోడ్డు వేయను ముందుగా 14 కోట్లకు అంచనాలు పంపారని, జాప్యం వల్ల పని విలువ 45 కోట్లకు చేరుకుందని; ప్రస్తుతం అది పూర్తయ్యే సరికి 65 కోట్లు అవుతుందని భావిస్తున్నట్లు వివరించారు. మినీ బైపాస్ రోడ్డుకు అదనంగా అవసరమైన 40 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. జిల్లాలో రోడ్ల అభివృద్ధికి 10 కోట్లు ఇస్తానని మంత్రి మరో వాగ్దానం చేశారు. చాలకుంటే ఇంకా ఇస్తానని భరోసా ఇచ్చారాయన. జొన్నవాడ వారధిని 4.27 కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మించినట్లు మంత్రి తెలిపారు.

ప్రజలే మురుగు కాల్వలు శుభ్రపరిచారు!

మునిసిపాలిటీలో శానిటరీ శాఖ చేతగానితనానికి చెంప పెట్టుగా వందలాది మంది ప్రజలు బాలాజీ నగర్ ప్రధాన మురుగు కాల్వలో, మరికొన్ని చిన్న కాల్వలలో స్వచ్ఛందంగా పూడిక తీసారు. ఇంటికొక మనిషి చొప్పున 2వతేది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నెల్లూరు సంగతులు

దాదాపు 2 కిలో మీటర్ల పొడవు గల కాలువ ఈ సందర్భంగా శుభ్ర పడింది. 4,5 రోజుల్లో బాలాజీ నగర్, ఎసి నగర్‌లోని ఇతర కాల్వలు శుభ్ర పరిచే పని మునిసి పాలిటీ చేయకుంటే ఆ పని కూడా ఆ ప్రాంతీయులే చేస్తారని సిపిఎం కౌన్సిలర్లు పున్నం బసవయ్య, వి. ఉషారాణి చెబుతున్నారు. ప్రజలు ఇప్పుడు తీసిన పూడికను వెంటనే ఎత్తి వేయాలని, 15 వార్డు ముత్తుకూరు గేట్, 13 వార్డు మసీదు సెంటర్‌లో అతిసార వ్యాధి సోకి వుందని, అది మిగిలిన ప్రాంతాలకు వ్యాపించక ముందే త్రాగు నీటిలో క్లోరిన్ కలపాలని, వుచిత వైద్యం ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు. దోమల బెడద తగ్గడానికి కాలువల్లో బాల్స్ వదిలి, బ్లీచింగ్ పౌడర్ చల్లి, దోమలను చంపే పొగకూడా రెండు రోజులకు ఒకసారి వదలాలని సూచించారు.

పత్రికలకెక్కితే పనిపడతా

జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వేనాటి మునిరెడ్డి అధ్యక్ష పదవి స్వీకరించాక రెండో సారి పత్రికల వారిని పిలిచి మాట్లాడాడు. ఇటీవల పార్టీలోని చోటా, మోటా నాయకులు అధిష్టాన వర్గాన్ని ఎమ్మెల్యేలను

కొరవ 10 పేజీలో

సణుగుడు

* మాగుంట రాజకీయం మళ్లీ గాడితప్పి నడుస్తూంది!
* శకుని మామ మేగోరె మరొక మాయాజూదం మొదలు పెట్టాడు!

తెలిసి బురదలో కాలు పెట్టడం; వెనక్కు తీసుకోవడం చేత కాక, కరుక్కోవడ మెట్లో తెలియక ఆ బురదారి మడుగులోనే చతికిలపడి, అవస్థ పడడం మాగుంట రాజకీయ శైలి. ఇప్పటి కెన్నోసార్లు వారికా చేదు అనుభవం ఎదురైంది. మళ్ళీ మళ్లీ అదే తప్పు చేస్తున్నారు.

నెల్లూరు మునిసిపల్ కౌన్సిల్‌లో అసమ్మతి కౌన్సిలర్ల వర్గం ఒకటి తయారు చేశారు మాగుంటీయులు. ఛైర్మన్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్ కౌన్సిలర్లతో ఒక కూటమి ఏర్పరచి ఆగం సృష్టిస్తున్నారు. ఈ అసమ్మతి రాజకీయానికి లక్ష్యం ఏమిటో తెలియదు; ప్రయోజనం ఏమి ఆశిస్తున్నదీ తెలియదు.

ఎన్నికలు జరిగి మూడు నెలలు కూడా కాలేదు. ఎన్నికల్లో ఇదే ఛైర్మన్‌కు అనుకూలంగా తెగ ప్రచారం చేశారు; కనీసం చేసినట్లు నటించారు. వార్డులు పంచు కున్నారు; కలిసి వూరేగింపులో పాల్గొన్నారు; దగ్గరుండి ప్రమాణ స్వీకారం చేయించారు. విజయోత్సవంలో పాల్గొన్నారు. ఇంతలోనే అంత మార్పు వచ్చిందే; ఎందు కొచ్చిందీ తెలియదు.

అయితే అసలు ప్రశ్న - ఇప్పుడు అసమ్మతి నడిపి ఏమి సాధించ గలరు అన్నది! మునిసిపల్ ఛైర్మన్ ఎన్నిక ప్రత్యక్షంగా జరిగింది.

డోలేంద్ర

అవిశ్వాసం పెట్టి దించే అవకాశం లేదు. ఎంత యాగి చేసినా, ఎన్ని చికాకులు కల్పించినా ఛైర్మన్ కుర్చీ ఐదేళ్ల పాటు పదిలం. కౌన్సిల్‌లో ఛైర్మన్‌కు స్వతహాగా చెప్పుకో దగినంత మంది కౌన్సిలర్లు లేని మాట నిజమే. తీర్మానాలు, గిర్మానాలు తనంతట తానుగా ఆమోదింప జేసుకోగల్గే అవకాశం లేదు. అయితే, దానివల్ల ఆయనకు జరిగే నష్టం ఏముంది! తీర్మానాలు ఆమోదింప కుంటే పనులు ఆగిపోతాయి. ఫలానా వారు పనులు చేయించ నివ్వడం లేదని

కొరవ 7 పేజీలో

డికె కాలేజి ప్రిన్సిపల్ ఖచ్చితంగా దోషే!

డికెడబ్ల్యు కాలేజిలో ప్రిన్సిపల్ శ్రీమతి సీతాదేవి గారి పతి దేముడి మన్మధ లీలల పై గత వారం జమీన్‌రైతులో ప్రచురితమైన వార్త, కాలేజి వర్గాలలో కలకలం రేపింది. నెల రోజుల నుంచి దిన పత్రికలు అది పనిగా వ్రాస్తున్నా, విద్యార్థి సంఘాలు ఆందోళన చేస్తున్నా, అసెంబ్లీలో చర్చ జరిగినా చలించని ప్రిన్సిపల్ గారు జమీన్‌రైతు చదవగానే ఉగ్రులై పోయారు. ఆమెకు అందులో ఏ వ్యాఖ్య చురుక్కు మన్పించిందో కాని, మాపై మండి పడుతున్నారు. తన పై వచ్చిన విమర్శలకు తాను సమాధానం చెప్పకుండా, విద్యార్థినుల చేత చెప్పించ డానికి ప్రయత్నించారామె. పత్రికా విలేఖర్లను పిలిపించి, రెండు వందల మంది విద్యార్థినులను ఆడిటోరియంకు తరలించుకొని వచ్చి, మా హాస్టల్‌లో ఏ తప్పు జరగడం లేదు అని చెప్పించారామె. అయితే ఆ మాట ఎవరైనా నలుగు రైదుగురు విద్యార్థినులు ముందుకు వచ్చి, తమ పేర్లు చెప్పి, అప్పుడు చెప్పండని విలేఖర్లు డిగితే, పాపమా ఆడపిల్ల లందరూ మౌన వ్రత మాచరించారు. ప్రిన్సిపల్ గారు తన కనుకూలురైన సిబ్బంది చేత విలేఖర్ల ముందే ఎన్ని రకాలుగా నచ్చ చెప్పి చూసినా ఒక్క అమ్మాయి సైతం ముందుకు రాలేదు.

కాలేజి లోపల జరుగుతుండే దురాగతాలకు ఇంత కంటే పెద్ద రుజావు మరేమి కావాలి?

హాస్టల్‌లోని ఆడ పిల్లలను వేధించి, వినోద మనుభవిస్తున్న ఆ రామ చంద్రప్రసాద్ ఎవరన్నది పెద్ద ప్రశ్నగా వుంది. ఆయన ప్రిన్సిపల్ గారి పతి దేముడని అందరికీ తెలిసిన విషయం. అయితే ఆయనకు మరొక సంసారం కూడా వున్నదని వదంతి. ఆ రెండవ ఆమె అప్పు డప్పుడు హాస్టల్‌కు వచ్చి పోతుంటారట.

రామ చంద్రప్రసాద్‌కు ప్రిన్సిపల్ గారికి వైవాహిక సంబంధం వుంటే, ఈ రెండవ ఆమె ఎవరు? వారిద్దరి మధ్య సంబంధ మేమిటి? ఆమె హాస్టల్‌కు ఎందుకు వస్తున్నారు? ఎందుకు అనుమతిస్తున్నారు. ఈయన రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి అట. ఆయన ప్రిన్సిపల్ గారితో ఎంత కాలం నుంచి కలిసి వుంటున్నారు? ఇక్కడ కాపురం పెట్టక ముందు ఆయన మకాం ఎక్కడ? వారిద్దరి మధ్య వుండేది వైవాహిక సంబంధమేనా? మరేదైనా కారణం వుందా? ఇతర కారణాలైతే, ఆడ పిల్లల హాస్టల్‌లో అటువంటి వ్యక్తులను ఎందుకు అనుమతిస్తున్నారు? ఇవన్నీ ప్రశ్నలే.

తప్పు చేయకుంటే విద్యార్థినులను బెదరించి తప్పుడు ప్రకటనలు చేయించాల్సిన అగత్యమేమిటి? విచారణలోనూ నేరం రుజువు?

ప్రిన్సిపల్ గారు, తాను నిజంగా తప్పు చేయకుంటే, తన భర్త తన కాలేజి ఆడపిల్లల పట్ల అసభ్యంగా ప్రవర్తించ కుండా వుండి వుంటే, ఆ విషయం తానే నేరుగా పత్రికలకు చెప్పవచ్చు.కదా? తాను వెనుక వుండి, అమాయకులైన విద్యార్థినులను ముందుకు నెట్ట వలసిన అవసరం ఏమిటి?

ఈ సంఘటనల పై కలెక్టర్ గారి తరపున సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీమతి ఉదయ లక్ష్మి గారు విచారణ జరిపించారు. ఆమె దాదాపు 40 మంది హాస్టల్ విద్యార్థినులతో సంభాషించారట. ఆ విచారణలో ప్రిన్సిపల్ పతి దేముడి అసభ్య ప్రవర్తన రుజా వైందని నమ్మకంగా తెలుస్తూంది. ఉదయలక్ష్మి గారు తన నివేదికను ఇంకా సమర్పించలేదు. ఈ విచారణలోనే, ఈ దుర్ఘటనతో పాటు, మరికొన్ని జరగరాని పనులూ జరుగు తున్నట్లు బయట పడిందని చెప్తున్నారు. ఆమె నివేదిక వెల్లడైనంత వరకు నిజానిజాలు తెలియవు.

ఏది ఏమైనా ఒక్కటి మాత్రం నిజం - ప్రిన్సిపల్ గారు తమ పదవికి తగిన బాధ్యతతో వ్యవహరించడం లేదు. ఆమె ఏ కొంచెం బాధ్యతా యుతంగా ప్రవర్తించి వుండినా, ఈ ఆరోపణలు వచ్చినప్పుడే వాటిని సరిదిద్దడానికి ప్రయత్నించి వుండాలి. కొన్ని వందల మంది ఆడపిల్లల జీవితాలకు సంబంధించిన ఉద్యోగం నిర్వర్తిస్తూ బాధ్యతా రహితంగా ప్రవర్తించడం క్షమించరాని విషయం.

ఇప్పటికైనా ఆమెను తక్షణం అక్కడి నుంచి బదలీ చేసి, ఆరోపణలు సమసి పోయే వరకు ఇతరులను నియమించడం అవసరం. ఆమెను అక్కడే కొనసాగించి, విచారణ జరిపిస్తే ఏ నిజమూ బయట పడదు.

ప్రిన్సిపల్ గారి ప్రోద్బలంతో విద్యార్థినులు టౌన్‌లో ఒక వూరేగింపు నిర్వహించి, కలెక్టర్‌కు, ఎస్‌పికి వినతి పత్రాలిచ్చారు. అందులో జమీన్‌రైతు పత్రిక పై చర్య తీసుకోమని కోరారు. "తప్పు చేస్తున్నావు, సరిదిద్దుకో తల్లీ" అని సలహా ఇస్తే, పత్రిక పై చర్య తీసుకోమని వూరేగింపులు నిర్వహిస్తున్నారంటే, ప్రిన్సిపల్ గారు చాలా ఘటికులే ననుకోవాలి! అసలు విద్యార్థినులను వీధుల్లో త్రిప్పేందుకు ఆమెకు ఎవరు అనుమతిచ్చారు? తల్లి దండ్రుల పర్మిషన్ తీసుకున్నారా?

జిల్లాలో పోలీసులు తెలుగు సైనికులై పోయారు!

వాకాడు, శ్రీ నేదురుమల్లి పద్మనాభ రెడ్డి గారి మీద హత్యాయత్నం కేసు పెట్టింది పోలీసు. నిజంగా హత్యాయత్నం చేసి కాదు - మంత్రి శ్రీ నల్లపరెడ్డి ప్రసన్న కుమార రెడ్డి హుకుంను అక్షరాలా పాటించి, శిరసావహించి తమ స్వామి భక్తిని చాటు కోవడానికి ఈ కేసును [illegible]సృష్టించారు పోలీసులు.

వాకాడు ప్రక్కనే వున్న నెల్లిపూడి గ్రామంలో పంచాయితీ ఎన్నికల సందర్భంగా చిన్న ఘర్షణ జరిగింది. జనార్ధన రెడ్డికి అనుకూలమైన గ్రామం ఇది. మంత్రి వర్యులు, ఇక్కడ పద్మనాభ రెడ్డికి సమీప బంధువైన ఒక యువకుడ్ని చేరదీసి, వ్యతిరేకంగా పోటీ చేయించారట. ఎన్నికలో గెలవడం అసాధ్యం కాబట్టి, పోలీసును దండిగా దించారు. వారు పోలింగ్ కేంద్రం దగ్గర నానా రభస సృష్టించి ఓటింగ్ జరగ నివ్వకుండా చేయాలని చూశారట. అయితే పేచీ పెట్టుకుంటే పోలింగ్ ఆగి పోతుందనే ఉద్దేశ్యంతో గ్రామస్తులు ఓర్పు పట్టి నట్లున్నారు. ఆ సాయంత్రం లోపల కారణం లేకుండా, పది [illegible] లాఠీ ఛార్జి చేశారట. అప్పటికీ వా[illegible] సహించారు. పోలింగ్ ముగి[illegible] సమయంలో, ఎవరో ఇద్దరు గ్రామస్తులు వారు లాడుకుంటుంటే ఒక కానిస్టేబిల్ అనవసరంగా జోక్యం చేసుకొని తుపాకి బానెట్‌తో పొడిచారట. దీనితో ఓర్పు నశించిన గ్రామస్తులు ఆ కానిస్టేబిల్‌ను పట్టుకొని కుంగాతన్నారు. గ్రామంలో పోలీసులు మరీ స్వైర విహారం చేస్తున్నారన్న అలజడి విని అంతకు క్రితమే పద్మనాభ రెడ్డి అక్కడకు వచ్చి వుండినారట. అది చూచి, పోలీసులు దొరికిందే సందని పద్మనాభ రెడ్డిని కేసులో ఇరికించేశారు.

> **నేదురుమల్లి పద్మనాభరెడ్డి పై దొంగకేసు; వాకాడు ఎస్ఐ దుర్మార్గాలు!**

మంత్రి శ్రీ నల్లపరెడ్డి ప్రసన్న కుమార రెడ్డి అది పనిగా కోటకు వచ్చి, పోలీసధి కార్లను దబాయించి మరీ కేసు వ్రాయించి నట్లున్నారు. ఇటువంటి [illegible]సరం ఎప్పుడైనా వస్తుందనే [illegible]శంతో మంత్రి గారు, పరమ [illegible]త్యాతుడైన ఒక సబిన్స్ పెక్టర్‌ను [illegible] వాకాడులో నియమింప జేశారు; [illegible] - శివ ప్రసాద్ - ఇది వరకు వాకాడులో పనిచేసినవాడే. స్టేషన్ దగ్గర హోటల్ నడుపు కొంటుండిన ఒక వివాహిత స్త్రీని వేధించి, అసభ్యంగా ప్రవర్తించడంతో, తన కళ్ల ముందు జరిగిన ఆ అవమానం తట్టుకోలేక ఆమె కుమారుడు ఆత్మహత్య చేసుకున్నా డప్పుడు. గ్రామస్తు లందరూ ఈ ఘోరానికి చలించి పోయి, స్టేషన్ పైకి దండెత్తి వెళ్లి, పద్మనాభ రెడ్డి జోక్యం చేసుకొని, ఎస్ఐని మందలించి, అక్కడి నుంచి ట్రాన్స్‌ఫర్ చేయించి పంపేశాడట. అంతటి ఘన చరిత్ర కల్గిన సబిన్స్‌పెక్టర్‌ను మంత్రి గారు తిరిగి అక్కడే నియమింప జేశారు. అతడిక ఆయన చెప్పిన డ్యూటీ - పద్మనాభ రెడ్డిని, ఆయన మనుషులను వేధించడం; దొరవారా బాధ్యతను తుచ తప్పకుండా పాటిస్తు న్నట్లున్నారు.

ఈ కేసుకు సంబంధించి పద్మనాభ రెడ్డిని అరెస్ట్ చేసి, జైలులో పెట్టించాలని ఎస్‌పి గారి మీద మంత్రి తీవ్రమైన వత్తిడి తెచ్చారు. కాని కోర్టు యాంటిసిపేటరీ బెయిల్ మంజూరు చేయడంతో వారికా అవకాశం చిక్కలేదు. ఆ కక్షతో వాకాడు ఎస్ఐ ఇప్పుడు నలుగు రైదుగురు నెల్లిపూడి గ్రామస్తులను స్టేషన్‌లో పెట్టి చితక కొట్టున్నాడట. వారిలో ఒక హరిజనుడు

కొరప 6 పేజీలో

అసలేదో, నకిలీ ఏదో తెలియనంత గొప్పగా వున్నాయి

రాపూరులో దొంగ నోట్ల ప్రవాహం!

రాపూరులో వంద రూపాయల దొంగ నోట్లు విపరీతంగా చలామణి అవుతున్నాయి. ఈ నోట్లు ఎక్కడి నుంచి వస్తున్నాయో అర్థం కావడం లేదు. వ్యాపారస్తులు వీటిని దొంగ నోట్లని తెలియక తీసుకొని, తర్వాత విషయం తెలుసుకొని నోట్లను చించేస్తున్నారు. దీనివల్ల వ్యాపారస్తులు బాగా నష్టపోతున్నారు. దొంగ వంద రూపాయల నోటుకు, అసలు వంద రూపాయల నోటుకు తేడా చాలా మందికి తెలియడం లేదు. దొంగ నోటుని నీళ్లతో తడిపి చెరిపితే రంగు కొద్దిగా పోతున్నది. టౌన్‌లో ఈ వారంలోనే 50 దొంగ నోట్లు వివిధ షాపుల్లో దర్శన మిచ్చాయి. దొంగ నోట్ల విషయాన్ని పోలీసులకు చెప్పను ఏ ఒక్కరూ సాహసించడం లేదు. వెంకటగిరి, డక్కిలి, సైదాపురం ప్రాంతాల్లో కూడా వీటి చలామణి విస్తరించినట్లు వినికిడి. పోలీసు లోతుగా దర్యాప్తు జరిపితే కాని మిగతా విషయాలు వెల్లడి కావు.

నీటి సమస్య తీర్చను 10కోట్లతో అంచనాలు!

కోవూరు నియోజక వర్గంలోని సముద్ర తీర ప్రాంతంలో మంచి నీటి సమస్య పరిష్కారానికి పది కోట్ల రూపాయల అంచనాలతో సమగ్ర మంచి నీటి పథకం ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు రాష్ట్ర చక్కెర మంత్రి ఎన్. ప్రసన్న కుమార రెడ్డి చెప్పారు. 5 తేది విడవలూరు మండలం చౌకచర్లలో లక్ష రూపాయల వ్యయంతో నిర్మించిన పంచాయితీ భవనాన్ని ప్రారంభించి అనంతరం జరిగిన సభలో మాట్లాడారాయన. సముద్ర తీర పరిసర ప్రాంతాలలో మంచి నీటి బావులలో

జిల్లా వార్తలు

ఉప్పు నీరు పడడంతో త్రాగు నీటికి ప్రజలు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా సమగ్ర మంచి నీటి పథకం నిధులు రూపొందించినట్లు చెప్పారు. రాజీవ్ గాంధీ టెక్నాలజీ మిషన్ క్రింద ఈ పథకం మంజూరుకు తన శాయ శక్తులా కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ డాక్టర్ ఎన్. నాగభూషణమ్మ మాట్లాడుతూ తన స్వగ్రామమైన చౌకచర్లలో పాఠశాల భవన నిర్మాణానికి లక్ష రూపాయలు జడ్పీ నిధులు కేటాయిస్తున్నట్లు చెప్పారు.

నెల్లూరు నలుచెరగుల్లో
విలోక్నకుడు

కౌన్సిల్ సమావేశం- కౌన్సిలర్ల ఆగం

నెల్లూరు మునిసిపల్ కౌన్సిల్‌లో మాగుంట వర్గం కౌన్సిలర్ల ఆగం మొదలైపోయింది. ఏదో ఒకటి చేసి ఛైర్మన్‌ను ఇరకాటంలో పెట్టాలన్న వుద్దేశ్యంతో వారు రెడీ అయ్యి రావడంతో 30తేది కౌన్సిల్ సమావేశం. రచ్చ రచ్చగా జరిగింది. సాయంత్రం ఐదు నుంచి రాత్రి 9 గంటల వరకు సాగదీసి, పీగదీసి తమ పంతం నెరవేర్చు కున్నారు వారు. వీరికి సందాని బాషా నాయకుడు. మొన్నటి అజెండాలో వారికి అభ్యంతరం పెట్టడానికి ఏదీ దొరకలేదు. అందుకని జెండా వీధి షాదీ మంజిల్‌కు నాలుగు ఫ్యాన్లు దానంగా ఇవ్వడానికి మదీనా వాచ్ కంపెనీ యజమాని ఇస్మాయిల్ చేసిన ప్రతిపాదనను తిరస్కరించమని పట్టుబట్టారు సందాని. ఎవరో పుణ్యాత్ముడు దానం ఇస్తానంటే వద్దనడం ఎందుకని ఎంత చెప్పినా విన్పించు కోలేదు. విసిగి పోయిన ఇతర కౌన్సిలర్లందరూ కట్ట కట్టుకొని లేచి సందాని నోరు కట్టేశారు.

ఖజానాలో నిధుల బ్యాలెన్సు ఎంత వరకు వుంటే, అంత వరకే టెండర్లు పిలవాలని సందాని బృందం పట్టు బట్టింది. టెండర్లు పిల్చి, పనులు జరుగుతూ వుంటే పన్నుల పనూలు వచ్చే కొద్దీ బిల్లులు చెల్లించ వచ్చు కాబట్టి, పనులు ఆపడం అనవసరమని ఛైర్మన్ శ్రీ ఆనం వివేకానంద రెడ్డి చెప్పారు. వారు విన్పించు కోలేదు. ఎమ్మెల్యే శ్రీ టి. రమేష్ రెడ్డి కూడా ఛైర్మన్‌నే సమర్థించారు. డబ్బు చాలకుంటే తాను ప్రభుత్వం నుంచి గ్రాంటు తెప్పిస్తానని, అందువల్ల పనులు ఆపనవసరం లేదని రమేష్ రెడ్డి చెప్పినా, మాగుంట కౌన్సిలర్లు విన్పించు కోలేదు. ఛైర్మన్ విసిగి పోయి, అజెండా మొత్తం ఆమోదింప బడినట్లు ఒకే ముక్కలో ప్రకటించి సమావేశాన్ని ముగించేశారు. సందాని బాషా తదితరులు తమ డిసెంట్ తెల్పుతూ ప్రక్క రోజు కలెక్టర్‌కు, మంత్రికి వినతి పత్రాలిచ్చారు.

సినిమా హాళ్లకు సంబంధించి నెల్లూరు మునిసిపాలిటీకి 4 కోట్ల వరకు పన్ను బాకీలు రావలసి వుందట. వాటిని సక్రమంగా దండితే నిధుల కొరత వుండదని సిపిఎం సభ్యుడు శ్రీ వున్నం బసవయ్య సూచించారు. టౌన్‌లో శానిటేషన్ వైఫల్యానికి అధికార్లు సంజాయిషీ చెప్పాలని బసవయ్య నిలదీశారు. ఆయన సూచన మీదనే పారిశుద్ధ పనుల పర్యవేక్షణకు సభా సంఘం ఒకటి నియమించడానికి ఛైర్మన్ అంగీకరించారు.

సమావేశం ప్రారంభంలో మాజీ ఛైర్మన్ శ్రీ ఆనం వెంకట రెడ్డి గారి స్మృతికి నివాళు లర్పిస్తూ కౌన్సిలర్ శ్రీ చాట్ల నరసింహ రావు తీర్మానం ప్రతిపాదించారు.

కో ఆప్షన్ సభ్యుడుగా సిపిఎంకు చెందిన సయ్యద్ సిరాజుద్దీన్‌ను ఎంపిక చేశారీ సమావేశంలోనే!

పొలాల దురాక్రమణ- మీర్లు చేయదగిందా?

మూలపేట, ఇరుగాళమ్మ దేవాలయం ప్రక్కన వుండే రైతుల పొలాలను ఆక్రమించు కోమని టౌన్‌లోని ఒక ప్రముఖ రాజకీయ నాయకుడు పేదలను ప్రోత్సహిస్తున్నాడట. ప్రైవేట్ సర్వేయర్లను పంపి, దౌర్జన్యంగా ప్లాట్ల విభజన చేయిస్తున్నాడట. వారి పలుకు బడికి జడిసి పోలీసు సైతం ఏమీ చేయలేక పోతున్నట్లుంది.

ఏమిటీ దుర్మార్గం? ప్రైవేటు పట్టా పొలాలను ఆక్రమించ మనడానికి రాజకీయ నాయకుల కెంత ధైర్యం? అదే పని వారి పొలాలలో చేసే సహిస్తారా? ఇటువంటి అరాచక చర్యలను కాంగ్రెస్ వాదులే ప్రోత్సహించడం గర్హనీయం. జనంలో పలుకుబడి కోసం రైతుల నోరు కొట్టే దుర్మార్గం తక్షణం ఆపండి! లేకుంటే ఫలితాలు చాలా చేదుగా వుంటాయి.

అమెరికాలో దామర మడుగు డాక్టర్‌మృతి

దామరమడుగు రైతు, శ్రీ పి. లక్ష్మీ నరసారెడ్డి తనయుడు డాక్టర్ పి. రామచంద్రా రెడ్డి అమెరికాలో జరిగిన ఒక కారు ప్రమాదంలో దారుణ మరణానికి గురైనారు. ఆ యువకుడు, తన భార్య, అత్త, మామలతో కలిసి కారులో వెళ్తుండి నాడట. వున్నట్లుండి రోడ్డు పట్టు దప్పి కారు జారి పోయింది. డ్రైవ్ చేస్తుండిన మామ, ఇతర ఇద్దరు బ్రతికారు; రామ చంద్రారెడ్డి మాత్రం చనిపోయారు. ఆయనకు పెళ్లయి ఏడాది మాత్రమే గడిచింది. ఇంకా పిల్లలు లేరు. పసి వయస్సు; ఆ యువకుడు ఎంత ఉదాత్తుడంటే, తన మరణం తప్పదని అర్థం కాగానే డాక్టర్లను పిలిచి తన కళ్లు, కిడ్నీలు రెండింటినీ దానంగా తీసుకోమని కోరాడట. చావులోనూ అంత విశాల దృక్పథం ప్రదర్శించిన ఆ యువకుడి జీవితం అర్థాంతరంగా ముగిసి పోవడం నిజంగా దురదృష్టం. 30తేది ప్రమాదం జరిగితే, 6 తేది శవాన్ని దామర మడుగుకు తీసుక వచ్చి అంత్య క్రియలు జరిపించారు. రామచంద్రా రెడ్డి - శరత్ సీ ఫుడ్స్ డైరక్టర్ శ్రీ బెజవాడ వెంకట్రామ రెడ్డి అత్త కుమారుడు. వారి కుటుంబానికి మా సానుభూతి.

పిడబ్ల్యుడి ఇంజనీర్లపై ఎసిబి దాడులు

నెల్లూరు పిడబ్ల్యుడి ఇంజనీర్లు - ఇఇ మాల్యాద్రి నాయుడు, డిఇఇ శ్రీ వేణుగోపాల రావు, అకౌంట్స్ ఆఫీసరు శ్రీ డిఎస్ఎన్ మూర్తి, జెఇలు ఓబిలి గోవింద రెడ్డి, పి. మోహన రామయ్యల ఇళ్ల పై అవినీతి నిరోధక శాఖ దాడులు నిర్వహించింది. వారి బంధువులన్న సందేహం కల్గిన వారి ఇళ్లలోనూ సోదా చేశారట. ఏమి దొరికిందీ తెలియదు.

పెన్నా డెల్టాలో జరిగిన వివిధ పనుల పై ఆరోపణలు వచ్చి ఈ ఇంజనీర్లందరినీ ఆ మధ్య సస్పెండ్ చేశారు. దాని తదుపరి చర్య ఈ దాడులు.

రోమ్‌కు పిఆర్‌రెడ్డి

వెంకటగిరియుడు, నాగార్జున ఫెర్టిలైజర్స్ కంపెనీ జనరల్ మేనేజర్ శ్రీ పిఆర్ రెడ్డి వ్యాపారా భివృద్ధి కోసం 1తేది ఐరోపా పర్యటనకు వెళ్లారు. ఇటలీలోని రోమ్, మార్సెల్లీ, ఫ్రాన్సుకు చెందిన ప్యారిస్ నగరాలలో నెల రోజుల పాటు పర్యటిస్తారు.

పిఆర్‌రెడ్డి ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, జమీందారీ ఉద్యమ నిర్వాహకుడు, త్యాగ ధనుడు స్వర్గీయ పెట్లూరు గోవింద రెడ్డి గారి కుమారుడు.

టౌన్‌లో వర్షం

6తేది సాయంత్రం వున్నట్లుండి సుడిగాలితో కూడిన వర్షం కురిసి నెల్లూరు టౌన్‌లో వాతావరణాన్ని చల్ల బరిచాడు వరుణ దేముడు. పది నిముషాలలో పదును వాన పడింది. టౌన్ చుట్టు ప్రక్కల మాత్రం చినుకు లేదు.

పెంచలసింగ్ మరణం

మద్రాసు బస్సు యజమాని, సాహిత్యాభిమాని శ్రీ ఆర్. పెంచల్ సింగ్ 5 తేది మద్రాసు అపోలో ఆస్పత్రిలో హృద్రోగంతో మరణించారు. బైపాస్ ఆపరేషన్ చేస్తున్న సమయంలో హఠాత్తుగా గుండె పోటు వచ్చి మరణించారట. ఆయన వయస్సు 58 సంవత్సరాలు. భార్య, ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు వున్నారు.

పెంచల సింగ్ టౌన్‌లోని పలు సాహిత్య సంస్థలకు పోషకుడు, గుప్త దాత.

వారి కుటుంబానికి మా సానుభూతి.

ఉత్తర క్రియలు



కోడూరు గోపాలరెడ్డిగారు

తే 2-7-95ది ఆదివారం సాయంత్రం స్వర్గస్థులైనారు
వారి పెద్దకర్మ తే12 -7-95ది బుధవారం దర్గామిట్ట,
సరస్వతినగర్‌లోని డా॥సి.వి.రామన్ కళాశాల ప్రాంగణంలో జరుగును.
కావున తెలియజేయడమైనది

కోడూరు సుబ్బమ్మ (భార్య)

కోడూరు బలరామిరెడ్డి (పెద్దకుమారుడు)
కోడూరు నీరజ (కోడలు)
లోహిత (మనుమరాలు)

కోడూరు మధుసూధనరెడ్డి (చిన్న కుమారుడు)
కోడూరు ప్రవీణ (కోడలు)
మేఘన (మనుమరాలు) స్మరణ్ (మనుమడు)

సుభద్ర (కుమార్తె)
రాజీవ్‌త్రిపాఠి (అల్లుడు)
అచల్ (మనుమడు) ప్రియాంక (మనుమరాలు)

సణుగుడు

4 పేజీ కొరవ

జనానికి చెప్పి, నింద వేసి, తాను తప్పు కొంటారు. కాని, ఆ అవసరం కూడా లేకుండా ఛైర్మన్‌కు ఎమ్మెల్యే శ్రీ టి. రమేష్ రెడ్డితో సత్సం బంధాలున్నాయి. ఆయనకు దండిగా కౌన్సిలర్లున్నారు. వీరిద్దరూ కలిస్తె, ఏ తీర్మానానికైనా సరిపడే మెజారిటీ వుంటుంది. అందువల్ల అనమ్మతి నడిపినంత మాత్రాన ఇటు ఛైర్మన్‌ను దించలేరు; అటు - తీర్మానాలు, పనులు ఆపలేరు. పూరకే, ఉబును పోకకు ఆగం చేసి ప్రయోజన మేమిటి? రచ్చ పడడం, గబ్బు పట్టడం తప్ప సాధించేది ఏముంటుంది?

కౌన్సిలర్ల పని మాత్రం బల్సాగా వుంది. కళ్యాణి ఫిలింస్ ఎయిర్ కన్డిషన్డ్ గదులలో వారికి పర్మినెంట్ సీట్లు దొరికాయి. పై ఖర్చులకు బిలులు తరుము కోవలసిన అవసరమే ఏర్పడడం లేదు. సమావేశంలో ఒక ప్రశ్న వేసినా, ఒక డిసెంట్ తెల్పినా తగిన ప్రతిఫలం వెంటనే ముట్టే ఏర్పాట్లు జరిగి పోయినట్లుంది. వారి పని సుఖం.

అయితే రాజకీయంగా జిల్లాలో ఒక గుర్తింపు, గౌరవం పొందడానికి యత్నిస్తున్న మాగుంటీయులకు రోజా పొట్లాల పంపకం పని తప్ప వుపయోగం ఏమీ లేదు. ఏ కారణాలతోనో, ఏ అవసరంతోనో, ఏ ఆలోచనతోనో రాజీ పడిన రెండు వర్గాల మధ్య కారణం లేని చిచ్చు మళ్లీ మొదలై పోతున్నది. ఏడాది లోపల పార్లమెంట్ ఎన్నికలు పెట్టుకొని సుబ్బరామ రెడ్డి గారు కొత్త శత్రుత్వం ఎందుకు కొని తెచ్చుకోవాలి? కలిపిన చేతులు ఎందుకు విడదీసు కోవాలి?

ఆనం వారిని రాజకీయంగా దెబ్బ కొట్ట దలిస్తె, ఛైర్మన్‌గా ఆనం వివేకానంద రెడ్డిని ఇరకాటంలో పెట్ట దలిస్తె అదును చూసి ప్రవర్తించడం అవసరం కాని; అదే పనిగా, అలాపనగా అనమ్మతి నడిపితే చులకనయ్యే దెవరు?

సుబ్బరామరెడ్డి గారు తాము చేస్తున్న తప్పు తెలుసుకొని ముందుగా ప్రవర్తించ గల్గితే బెట్టు నిలుస్తుంది. లేకుంటే ఆయన పేరు చెప్పుకుని కౌన్సిలర్లు తమ ఎన్నికల ఖర్చును మూడు నెలల్లోనే రాబట్టు కొంటారు; ఆయన మాత్రం చులకనై పోతారు.

* * *

జిల్లా రాజకీయ భారతంలో శకుని మామ వేషం కట్టడానికి మేగోరెకు మేకప్ కూడా అవసరం లేదు; డైరెక్ట్‌గా [illegible] ముందు నిలబెట్టి [illegible] ఎప్పుడూ ఎవరో ఒకరిని కలిబిట్టి, చిరాకు పుట్టించి, రచ్చ కెక్కించకుంటే ఆయనకు తోచదు. "పనిలేని వాడి మానసం పిశాచాల ఖార్ఖానా" అనే ఇంగ్లీషు సామెత వుందే - అది ఆయనకు అన్వేత్రించినట్లు సరిపోతుంది. పాపం ఆయన మాత్రం ఏమి చేస్తాడు? పాతికేళ్లకు పై నుంచి పదవన్నది ఆయన దరిదాపుల్లోకి కూడా చేరడం లేదు. అట్లని రాజకీయం వదలి పెడితే పూట గడవదు. పదక కుర్చీలో కూర్చున్న వుడల్లా ఆయన మెదడు పైన చెప్పినా ఖార్ఖానాగా మారి పోతుంటుంది. అయితే అవి - సక్రమమైన ఆలోచనలైతే ఫర్వాలేదు; కాని అన్నీ వక్రపు టాలోచనలే వస్తుంటాయి బుర్రలోకి. అందుకే ఆయన్ను శకుని మామ అని పిల్చేది అందరూ.

మేగోరె ఇప్పుడు తాజా రాజకీయ జూదం ఒకటి ప్రారంభించారు. ఇందులో పావు శ్రీ ఆనం సంజీవ రెడ్డి గారు. డిసిసితోసహా బాధ్యతలన్నీ వదలుకొని గుట్టుగా కృష్ణా రామా అంటూ కాలం గడపాలనే యత్నంలో వుండిన సంజీవ రెడ్డి గారిని గిల్లి, గిచ్చి, రచ్చ కెక్కించడానికి చూస్తున్నారు మేగోరె. అసెంబ్లీ ఎన్నికలప్పుడు ఇదే తంతు నడిపి సుఖంగా, గౌరవంగా, గుట్టుగా బ్రతుకు తుండిన వేమారెడ్డి రామచంద్రా రెడ్డి గారిని చిల్లి చెండబ్బుకు కొర గాకుండా చేశారు మేగోరె. ఆ రోజు జనార్దన రెడ్డితో పేచీ పెట్టుకోకుంటే ఆయన కాంగ్రెస్‌ను వదలి పెట్టనవసరం లేదు; తన మనుమడి వయస్సుతెలుగు మంత్రి గారి ఇంట ఆశ్రయం కోసం ఆరాట పడవలసిన అగత్యం లేదు; తాను ఏకఛత్రాధి పత్యంగా ఏలుతుండిన వరగలి సామ్రాజ్యం తన కళ్ల ముందే చిందర వందరై, తన స్వంత గ్రామంలో తాను ఓటమి చవి చూడవలసి వచ్చే దుర్గతిని అనుభవించాల్సిన పని వుండేది కాదు. మేగోరె గుసగుసలకు, చెవి అప్పగించి వింటే ఎంతటి వాడికైనా ఎటువంటి రాజకీయ పతనం తటస్థిస్తుందో తెలుసు కోవడానికి వేమారెడ్డి రామచంద్రా రెడ్డి గారిని చూస్తే చాలు.

అటువంటి ప్రారబ్ధాన్ని సంజీవ రెడ్డి గారికి సంక్రమింప జేయాలనే మహోదాత్త లక్ష్యంతో, దీక్షా నిమగ్నులై వున్నారిప్పుడు మేగోరె. అద్దన ప్రతిపాదనల [illegible] - జనార్దన రెడ్డి వ్యతిరేకంగా మనమంతా ఒక "ఫోర్స్" తయారు చేయగల్గితే, జిల్లా రాజకీయం మహా రంజుగా వుంటుం దన్నది! మాగుంట సుబ్బరామ రెడ్డితో నేను మాట్లాడుతాను, మీరు వచ్చేయండి, అందరం కలిసి పోదాం అని పిలుపిచ్చారు మేగోరె. ఈ వర్తమానం ఆనం రామ నారాయణ రెడ్డికి, వివేకానంద రెడ్డికి, వేమారెడ్డి రామచంద్రా రెడ్డికి, కెవి సుబ్బారెడ్డి వంటి ఇంకొందరు ముఖ్యులకు కూడా టెలిఫోన్ ద్వారా విన్పింప జేశాడట. అయితే వారెవ్వరి నుంచీ సరైన ప్రతిస్పందన వచ్చినట్లు లేదు. అందుకని సంజీవ రెడ్డి గారు ఒక్కర్నీ పట్టి పీకుతున్నాడు.

జిల్లాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కుదురుగా వుంటే చూడ శక్యమౌతున్నట్లు లేదాయనకు. ఇటువంటి కుట్రలు, కుతంత్రాల ఫలితం అసెంబ్లీ ఎన్నికల్లో అందరూ మా బాగా అనుభవించారు. పార్లమెంట్ ఎన్నికలు దగ్గర పడే సమయంలో మళ్ళీ ముసలం తెచ్చి పెట్ట జూడడం దేనికి? ఎవరి మానాన వారు బ్రతకడం ఇష్టం లేదా? మేగోరె గారూ మీకు పనేమీ లేకుంటే, తమ రాజకీయ జీవితంలో తమ మేధా సంపత్తితో నడిపిన విధ్వంసకర రాజకీయ సంఘటనలను గ్రంథస్తం చేయండి - భావి తరాలకు మార్గ దర్శకంగా వుంటాయి; మీకు చేతినిండా పని వుంటుంది.

తెలుగుదేశం

1 పేజీకొరవ

వ్యతిరేకంగా ఆలోచించలేని, ఆమె గీసిన గిరి దాటలేని, ఆమె కనుసైగను తప్పి ప్రవర్తించలేని, ఆమె కొంగు విడిచి బ్రతక లేని బలహీనత, మనో దౌర్బల్యం, మానసిక వైకల్యం, చిత్త చాంచల్యం ఎన్టీఆర్‌ను, ఆయన రాజకీయ శైలిని పూర్తిగా నాశనం చేస్తున్నాయి. తెలుగు దేశం పార్టీ చరమ గీతానికి యతి, ప్రాసలు సమకూరుస్తున్నాయి!

చంద్రబాబు నాయుడు మీద ఆమె ఇప్పుడు నిర్వహిస్తున్న దాడిలు, పితూరీల కార్యక్రమం కేవలం ఆమె అధికార దాహాన్ని తీర్చుకునే ప్రయత్నమే. ఎన్టీఆర్ వెంట రాత్రి పగలు తిరగ గల్గిన సాన్నిహిత్యంతో ఆమె తన దారికి అడ్డు వచ్చిన వారందరినీ తెగ నరుక్కొంటూ పోజూస్తున్నారు. అయితే ఈ స్వార్థ యత్నంలో అసలు పార్టీకే జరిగి పోతున్న నష్టం గురించి ఇటు ఎన్టీఆర్, అటు లక్ష్మీపార్వతి ఇరువురూ పట్టించు కోవడం లేదు. బ్రిటన్ యాత్ర నుంచి తిరిగి రాగానే అసెంబ్లీని రద్దు చేసి పారేస్తానని ఎన్టీఆర్ చేసిన ప్రేలాపన తెలుగు దేశం పార్టీని జనంలో భ్రష్టు పట్టించింది. అర్ధాంగి, అల్లుళ్ల మనస్పర్థలను సరిదిద్దలేక అసెంబ్లీ మీద ఆవేశ పడిపోవడ మేమిటి? మధ్యలో ఎమ్మెల్యేలు చేసిన నేరం ఏమిటి? స్పీకర్ చేసిన పాపం ఏమిటి? అసెంబ్లీలో ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలకు స్పీకర్ ఇచ్చే చనువే కారణమని ఎన్టీఆర్ అనుమానం. చాడీలు విని విని, తన నీడను తానే అనుమానించే దుస్థితికి దిగజారి పోయినట్లున్నారాయన. స్పీకర్ అమెరికా నుంచి తిరిగి వచ్చిన తర్వాత ఈ విషయమై ఎంత రభస జరుగ నున్నదో ఇప్పుడు చెప్పలేము. అమెరికా నుంచే తన రాజీనామా పత్రం పంపడానికి స్పీకర్ సిద్ధ పడినాడంటే ఎన్టీఆర్ మాటలకు ఆయన మనస్సెంత గాయపడిందో అర్థం చేసుకోవచ్చు.

చంద్రబాబు మాత్రం ఎన్ని అవమానాలు ఎదురైనా దిగమ్రింగి, మౌనం వహిస్తున్నారు. ఆయన నోరు విప్పితే పార్టీలో ప్రళయం తప్పదు. కాని ఎన్టీఆర్‌ను ధిక్కరించి బ్రతకడం కష్టమన్న నిజం తెలిసిన వారు కాబట్టి నర్దుక పోతున్నారు. అయితే ఈ సహనం, ఈ ఓర్పు ఎంత కాలం వుంటాయి? ఆ గిరి దాటిన రోజు పార్టీ పరిస్థితి ఏమిటి? ప్రభుత్వం అస్థిత్వం ఎట్లా వుంటుంది?

వీటన్నింటి వల్లే - తెలుగు దేశం ప్రభుత్వం కొనసాగా నడుస్తుందా అన్న ప్రశ్న తలెత్తు తున్నది. ప్రతి ఎమ్మెల్యేలోనూ ఆ భయం వుందిప్పుడు. తమ పదవులు ఏ రోజు ఏ ప్రమాదాన్ని ఎదుర్కో వలసి వుంటుందో అర్థం కాక, అయోమయంలో పడిపోతున్నారు వారు.

*



జనవాణి

3వ పేజీ తరువాయి

...లకు ఆపద్బాంధవునిలా, ...ద్యోగులకు యముడిలా కనపడే వా... ఈ పర్యాయం నెల్లూరు మునిసిపాలిటీకి యువ నాయకత్వం లభించడం ఎంతైనా ఆనంద దాయకం. ఛైర్మన్, కౌన్సిలర్లు తమ పదవీ కాలాన్ని ఒక ప్రతిష్ఠగా తీసుకొని వాస్తవంగా చట్ట ప్రకారం రావల్సిన పన్నులు నిర్దాక్షిణ్యంగా వసూలు చేసి ప్రజల కనీస అవసరాలు తీర్చాలి. ముఖ్యంగా డ్రైనేజి సమస్యను మెరుగు పర్చాలి. అక్రమ కట్టడాల పని పడితే ట్రాఫిక్ సమస్య తీరుతుంది. ఉపాధ్యాయులు లేక పాడుబడి పోతున్న పలు మునిసిపల్ స్కూళ్లను సరిదిద్దాలి.

నెల్లూరు -కె. బలరామయ్య

బ్రిటీ... కి

[illegible]

... సరుల మార్గ ... నిర్మించి రైతులకు సహాయ పడ్డారు. వైశాల్యాన్ని తరలిం ... విమర్శలున్నా రైలు మార్గాలు, బ్రిడ్జీలు, జాతీయ రహదార్లు నిర్మించారు. ... ఈనాటికీ ఎంతగానో ఉపయోగ పడుతున్నాయి. ఆనాడు కట్టినవి ఈనాటికీ ఎంతో గట్టిగా వున్నాయి. ఈనాడు ఘనత వహించిన మన కాంట్రాక్టర్లు నిర్మిస్తున్న వంతెనలు, రహదార్లు సంవత్సరం తిరగక మునుపే కూలి పోతున్నాయి. కలకత్తాలోని విక్టోరియా మెమోరియల్ హాల్, మన పార్లమెంట్, రాష్ట్రపతి భవనాలు నేటికీ బ్రహ్మాండంగా వున్నాయి.

-ఈపూరు వెంకురెడ్డి

గుర్జూరువారిపాళెం

ప్రైవేట్‌విద్యపై ప్రభుత్వ అజమాయిషీ వుండాలి!

30తేదీ జమీన్‌రైతు సణుగుడు శీర్షికలో కాన్వెంట్ల - కష్టాలు, జూనియర్ కాలేజీల గూర్చి వ్రాశారు. ఈనాడు ప్రతి వారికి కాన్వెంట్లలో చదువు కోవాలనే కోరిక ఎక్కువై పోయింది. యూనిఫారాలు, బండెడు పుస్తకాలు, వ్యాను, హంగామా వుంటే కాని తల్లిదండ్రులు సంతృప్తి చెందడం లేదు. ప్రతి తల్లిదండ్రులూ తమ పిల్లల్ని డాక్టర్లు గానో, ఇంజనీర్లుగానో చేసి సౌభాగ్యాన్ని పొందాలని తాపత్రయం పడుతున్నారు. పోటీ మనస్తత్వంతో పెట్టుకొన్న కాన్వెంట్లు, కోచింగ్ సెంటర్లు, ...బ్బు గుంజడంలో పోటీయే ... [illegible] ... గుర్తింపు తప్పనిసరిగా వుండేలా చూడాలి. కాలేజీల అకౌంట్ల పైన ఆడిట్, అధిక ఫీజుల పై నిఘా ఏర్పాటు చేయాలి. ఈ విద్యా సంస్థలను వినియోగ దారుల కోర్టుల పరిధిలో చేరిస్తే బాగుంటుంది.

నెల్లూరు -వి. గీతాలక్ష్మి

కౌన్సిలర్‌కు అభినందనలు

నెల్లూరు టౌన్‌లో డ్రైనేజి వ్యవస్థ అధ్వాన్న స్థితిలో వుంది. అందులో బాలాజీ నగర్ ప్రాంతంలో మరీ ఘోరం. వేసవి కాలంలో కూడా మురికి నీరు ఇళ్లలో ప్రవేశిస్తుండేవి. పరిస్థితులు చక్కదిద్దమని మునిసిపల్ ఆరోగ్య శాఖ కౌన్సిలర్ శ్రీమతి ఉపారాణి పలుసార్లు చెప్పి విసిగి వేసారి పోయారు. స్వయంగా డి.వై.ఎఫ్.ఐ., ఎన్.ఎస్.ఎస్. కార్యకర్తలు స్థానిక ప్రజలతో కలసి కౌన్సిలర్ మురికి కాల్వలలో నిల్వ వుండే చెత్తా చెదారాన్ని తొలగించి, పూడిక తీసి శుభ్రపరిచారు. ఒక మంచి కార్యక్రమాన్ని చేపట్టిన కౌన్సిలర్ ఉపారాణికి అభినందనలు.

నెల్లూరు -బి. సావిత్రి

ఎన్టీఆర్ ధోరణిలో మార్పు హర్షణీయం!

... ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు కేంద్రం ప్రతిపాదించిన సరళీకృత ఆర్థిక విధానాలను సమర్థించడం హర్షణీయం. రాజకీయ విభేదాలు తప్ప కేంద్రంతో సుహృద్భావ సంబంధాలుంటాయని ముఖ్యమంత్రి చేసిన ప్రకటన ఎన్టీఆర్ చతురతను చాటింది. దేశం పారిశ్రామికాభివృద్ధి సాధించాలంటే ప్రైవేట్ పెట్టు బడులు అవసరం. ఈ విషయంలో కేంద్రం అనుసరిస్తున్న ధోరణికి రాష్ట్రాలు సహకారం అందిస్తే దేశం అభివృద్ధి పథాన సాగుతుంది. నూతన ఆర్థిక విషయాల విషయమై ప్రతి పక్షాలు ప్రతిష్టలకు పోకుండా పట్టు విడుపులు ప్రదర్శించడం మంచిది.

నెల్లూరు -కె. రవికుమార్

జిల్లావార్తలు 5వ పేజీ తరువాయి

...వున్నారు. వారిని కోర్టుకు హాజరు పెట్టే ఆలోచనే వున్నట్లు లేదు. ఎస్పి గారికి చెప్పుకొంటే ఆయన ఏమీ చేయలేక పోయి నట్లున్నారు.

తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన రోజే జిల్లాలో పోలీసు యంత్రాంగం ఖాకీ యూనిఫారం విడిచి పెట్టి, పచ్చ చొక్కాలు తొడుక్కోవడం మొదలు పెట్టింది. ప్రసన్న జోక్యం శృతిమించిన తర్వాత వారు మరీ తమ పరిధులు మర్చి పోయి రామదండు వలె ప్రవర్తిస్తున్నారు. ఎస్పి గారు మృదు స్వభావాలు - తెలుగు నేతలు ఎటు తిప్పితే అటు తిరగడం తప్ప, స్వతంత్రించి నిర్ణయాలు తీసుకొనే సాహసం ఆయన చేయలేరని, ఎస్ఐల సామూహిక బదిలీల సమయంలోనే అర్థమై పోయింది. మంత్రిగారు సైన్ చేసిన కాగితం, ఆర్టిసి డ్రైవర్ ద్వారా తనకు చేరితే, దాన్ని సర్కారు శ్రీముఖం వలె స్వీకరించి సంతకం పెట్టిన వారాయన. ఆయన పాలనలో తెలుగుదేశంతో విబేధించే వారికి రక్షణ లభించడం చాలా కష్టం.

అయితే తెలుగు నేతలు కోరిన పనులు చేస్తూ స్వామి భక్తి చాటు ... [illegible] ... యంత్రాంగం ... కాని, వారి రాజకీయ కక్షలకు ... తెలుగు సైనికుల వలె ... సహించడం ఘోరం. పద్మనాభ రెడ్డిని వ్యక్తిగతంగా తెలిసిన వారెవ్వరూ ఆయన మరొకర్ని చంప బోతాడంటే నమ్మలేరు; నవ్వు కొంటారు ఆ వార్త విని. అది పోలీసులకూ తెలుసు. తెలిసీ వారింత బరితెగించి ప్రవర్తిస్తున్నారంటే ఏమను కోవాలి?

పచ్చ మైకం కమ్మిన పోలీసు యంత్రాంగం పట్టి మాటలతో మాట వినదు; ప్రజాందోళన రేపి వారి మత్తు వదిలించడమే దీనికి మార్గాంతరం.

గూడూరు అభివృద్ధికి నిధులు తెస్తా!

రాష్ట్ర చక్కెర, వాణిజ్య శాఖ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్న కుమార రెడ్డి 6 లక్షల వ్యయంతో గూడూరు పురపాలక సంఘం నిర్మించిన 3 పాఠశాలలను 4తేది ప్రారంభించారు. ఈ సందర్భంగా పురపాలక సంఘ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారాయన. నెల్లూరు కావలి మునిసి పాలిటీలను దురదృష్టకర పరిస్థితి ... [illegible] ... అభ్యర్థిని గెలిపించి, పరువు నిలబెట్టిన విషయం మరచి పోవన్నారు ... తండ్రిని రాష్ట్ర నాయకుణ్ని చేసిన గూడూరు మునిసి పాలిటీ అభివృద్ధికి తగినన్ని నిధులు తెస్తానని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. గూడూరు శాసన సభ్యుడు బల్లి దుర్గాప్రసాద రావు మాట్లాడుతూ హరిజన వాడలో ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణానికి తన కోటాలో లక్ష రూపాయల కేటాయిస్తా నన్నారు. రాపూరు శాసన సభ్యులు ఎల్లసిరి శ్రీనివాసులు రెడ్డి తన కోటాలో నిధులు లక్ష రూపాయలను గూడూరులోని ప్రసూతి కేంద్ర అభివృద్ధికి ఇస్తున్నట్లు చెప్పారు. మున్సిపల్ కార్యాలయంలో మాజీ మంత్రి స్వర్గీయ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి చిత్రపటాన్ని ప్రసన్న కుమారరెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ జి. ఓబులరెడ్డి, మాజీ ఎమ్మెల్యే పుచ్చలపల్లి పెంచలయ్య, వై.టి. నాయుడు, పి.టి. రంగరాజన్, కోడూరు శ్రీనివాసులు రెడ్డి పత్రి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి గ్రస్తులను ఆదుకొంటాం!

నెల్లూరు రూరల్ మండలం ఆమంచర్ల పిసి నగర్ కుష్టు కాలనీలో కుష్టు వ్యాధి గ్రస్తుల సదస్సు జరిగింది. 600 మంది వ్యాధి గ్రస్తులు సదస్సులో పాల్గొన్నారు. సేవా జ్యోతి కాలనీ వ్యవస్థాపకుడు ఆచార్య పిసిరెడ్డి మాట్లాడుతూ సమాజంలో నికృష్ట జీవితాలను గడుపుతున్న కుష్టు వారికి జీవనోపాధి కల్పించి, విధి వంచితులకు భిక్షాటన నుంచి విముక్తి కలిగించా లన్నారు. సేవా జ్యోతి వ్యవసాయ క్షేత్రానికి ప్రభుత్వం అందజేసిన 62 ఎకరాల భూమిలో దానిమ్మ, మామిడి, సపోట, అనాస మొక్కలు నాటించి వీటి పెంపకానికి కనుపూరు కాల్వ నీటిని సరఫరా చేయాలన్నారు. రాపూరు శాసన సభ్యుడు ఎల్లసిరి శ్రీనివాసులు రెడ్డి పథకాల అమలుకు తాను కృషి చేస్తానన్నారు. ... కలెక్టర్ ఎం.ఆర్. నాయక్ ... వ్యాధి గ్రస్తు... [illegible] ...న్నారు. సదస్సులో ... [illegible] ... శాఖ జిల్లా అధికారిణి శ్రీమతి వాణి, ఆమంచర్ల సర్పంచ్ హసం వెంకట సుబ్బయ్య, ...ంఘ సేవకురాలు డాక్టర్ కూరపాటి రాజమ్మ కుష్టు కాలనీ అధ్యక్ష కార్యదర్శులు ... పెర్లాల సారంగ పాత్రో, వేదిక పై ఆసీనులయ్యారు.

కలిచేడులో కాంగ్రెస్ విజయం!

సైదాపురం మండలం కలిచేడు గ్రామ పంచాయితీకి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతు దారుడు గుమ్మడి వీరాస్వామి గెలుపొందారు. సమీప ప్రత్యర్థి ఎం. వీరాస్వామికి 172 ఓట్లు మాత్రమే వచ్చాయి. ఓటు వేసినట్లు గుర్తుగా వేసే సిరా ఎవరి వేలికి వేయలేదు. అధికారులు దీన్ని సరఫరా చేయడం మరచి పోయినట్లు తెలిసింది.

రాపూరులో దొంగతనాల జోరు!

రాపూరులో ఇటీవల దొంగ తనాలు ఎక్కువయ్యాయి. పోలీస్ స్టేషన్ వెనుక వున్న అంగడినే దొంగలు దర్జాగా దోచుక పోయారంటే రాపూరు పోలీసుల గొప్పతనం ఏమిటో తెలుస్తుంది. గత వారంలో పోలీస్ స్టేషన్ వెనుక వైపున వున్న చిల్లర అంగడి పైకప్పు రేకులు తొలగించి 10వేలకు పైగా సామాన్లు దోచుక వెళ్లారు. రెండు వారాల ముందు డిష్ ఆఫీసులో దూరి రెండు విసిపిలు పట్టుకెళ్లి పోయారు. రాత్రుళ్లు బయట పెట్టిన వస్తువులు ఉదయానికి కనపడడం లేదు. రాత్రి పూట బీటును రాపూరు పోలీసులు ఏనాడో మర్చి పోయారు.

పంచాంగం

12 తేది బుధవారం వ్యాసపూర్ణిమ ఆషాఢ మాస శుక్ల పక్ష తిథులు

జూలై తిథులు

ఆషాఢ శుద్ధ

తే 8 శని ఏకాదశి రా.గ. 2.33వ
తే 9 ఆది ద్వాదశి రా.గ. 12.10వ
తే 10 సోమ త్రయోదశి రా.గ. 9.43 వ
తే 11 మంగళ చతుర్దశి రా.గ. 7.13 వ
తే 12 బుధ పూర్ణిమ సా.గ. 4.50 వ

ఆషాఢ బహుళ

తే 13 గురు పాడ్యమి సా.గ. 2.35 వ
తే 14 శుక్ర విదియ ప.గ. 12.30వ

స్వయంపాకుల శ్రీనివాసులు, ఎం.ఏ

కోవూరు సబ్ జడ్జికోర్టులో

I.A. 20/94:: I.P. 10/88

సర్రాజు యశోదమ్మ

-పిటీషనరు/పిటీషనరు

Vs

దంపూరు రామకృష్ణయ్య వగైరా

-రెస్పాండెంట్లు/రెస్పాండెంట్లు

R3 కర్నాటి చినఅంకయ్య
S/o. నరసయ్య, వాసిలి
ఆత్మకూరు మండలం,
నెల్లూరు జిల్లా అనువారికి

పై నెంబర్న పిటీషనరు నీమీద సవరణ పిటీషను పెట్టి యున్నందున నీకు నోటీసు నిమిత్తం వాయిదా 13.7.95 తేదీన వేసియున్నది. ఆ దినం ఉదయం 10.30 గంటలకు నీ తరఫున ఆక్షేపణలు యున్నచో పై కోర్టులో తెలుపు కోవలసినది. లేని యెడల ఎక్సుపార్టీగా తీర్మానించ బడును.

కోవూరు పి.హెచ్. శ్రీనివాసులురెడ్డి
నెల్లూరు జిల్లా పిటీషనరు అడ్వకేటు



ఖైదీ ఇన్స్‌పెక్టర్ చిత్రంలో నర్రా వెంకటేశ్వర రావు, సుమన్

దాసరి ఫిలిం విశ్వవిద్యాలయం

"ఏదో ఒక హడావుడి సృష్టించక పోతే ఆయన దాసరి కాదు" అని చిత్ర పరిశ్రమలో కొందరు చెప్పు కుంటుంటారు. ఆయన కొత్త హడావుడి "దాసరి ఫిలిమ్ యూనివర్శిటీ" ఈ యూనివర్శిటీ కాంప్లెక్స్ కోసం హైదరాబాద్, తిరుపతిలలో స్థలాలు తీసుకున్నారట. అక్కడ ఫిలిమ్ జర్నలిజం కోర్స్ కూడా పెట్టాలను కుంటున్నారట. బహుశా ఈ శాఖకు అధిపతి శ్రీ టి.ఆర్. శ్రీనివాస్ కావచ్చు అని దాసరిని బాగా ఎరిగిన వారు చెప్పు కుంటున్నారు" దాసరి ఇంకో విషయం చెప్పారు - "రాయితీలు తీసుకునే తెలుగు సినిమాలలో తెలుగు నటీనటులే ఉండాలి. తెలుగు సాంకేతిక నిపుణులే పని చెయ్యాలి. ఈ విషయంలో పెద్ద ఎత్తున ఉద్యమం లేవనెత్త బోతున్నాం" అన్నారు. "భూలోకవీరుడు" చిత్రంలో చిరంజీవి సరసన టాబూ కాక మరొక హిందీ నటిని కూడా బుక్ చేయబోతున్నారు నిర్మాతలు దాసరి అటువంటి అభ్యంతరం లేవదీస్తే వీళ్ళేమై పోవాలి?

"ప్రొఫెసర్ విశ్వం"

చందమామ విజయ కంబైన్స్ వారి "నమ్మవర్" తమిళ చిత్రాన్ని బి. వెంకట్రామ రెడ్డి తెలుగులోకి డబ్ చేశారు. నేటి విద్యా విధానంలో నూతన ప్రక్రియను ప్రవేశ పెట్టాలని చాటి చెప్పె ఈ చిత్రంలో కమలహసన్, గౌతమి, నాగేష్, శ్రీవిద్య, సెంథిల్, ... నటిస్తున్నారు. రచన: వెన్నెలక... దర్శకత్వం: కె.ఎస్. సేతు మాధవన్. నెలలోనే విడుదల.

వాణిశ్రీతిరస్కరించిన పా...

వాణిశ్రీ ఇంకా సంపాదించా... ఆశతో సినిమాలలో నటించ నక్కర... తనకు నచ్చని పాత్రను చేయడానికి ... అంగీకరించదు. "అల్లుడా.. మజా... చిత్రంలో అల్లుడితో కలిసి డ్యూ... పాడే అత్త పాత్రకు ముందు ఆ... అడిగారు. ఆమె ఒప్పుకోక పోవడం... లక్ష్మిని బుక్ చేశారు. "అలాంటి వేష... వెయ్యవలసిన అవసరం నాకు లేదు" అన్నారు వాణిశ్రీ.

కొరవ 10 పేజీలో

బూతుకు చిరంజీవి మద్దతు

"అల్లుడా.. మజాకా" చిత్రం శత దినోత్సవం ఇటీవల మద్రాసులో జరిగినప్పుడు - "రామాయణం రంకు, భారతం బొంకు అన్న ధోరణిలో మాట్లాడే వారికి మన తెలుగు చిత్రాలలో అసభ్యత కనిపించడం సహజమే. ఇలాగే ఇటుపైన కూడా నా అభిమానులను రంజింప జేసే దృశ్యాలలో, పాడల గొట్ట ఫైట్సులలో పాల్గొంటాను. నా అభిమానుల ఆనందమే నా ఆనందం. నా అభిమానులు నాకు అండగా నిలచి నందువల్లే విమర్శకులు తోక ముడిచారు" అంటూ మాట్లాడారు చిరంజీవి. చిరంజీవి ఈ ధోరణిలో ఇది వరకు కూడా మాట్లాడి నందువల్లే ఆయన పట్ల వెగటు భావం ఏర్పడి ఆయన పతాకా చిత్రం " బిగ్‌బాస్" పరాజయం చవిచూచిందని ముఖ్యంగా మహిళా ప్రేక్షకులు బాగా తగ్గారని చాలా చోట్ల నుంచి వార్తలు వచ్చాయి.

డాక్టర్ రాజశేఖర్ నటించే "ఓం"

రౌడీ యిజాన్ని రూపు మాపడం ఎలా అనే అంశంతో కన్నడంలో తయారైన "ఓం" చిత్రంలో ఎక్కువగా స్థానిక రౌడీలే పాల్గొనడం విశేషం. ఈ చిత్రం విడుదల తర్వాత బెంగళూరులో నాలుగు వారాలకు 43 లక్షలు నిర్మాతకు షేర్ వచ్చిందట. కన్నడ హీరో రాజ్‌కుమార్ నిర్మించిన ఈ చిత్రంలో ఆయన కొడుకు శివరాజ్ కుమార్ హీరో - డాక్టర్ రాజశేఖర్‌కు ఇప్పుడు అంతగా చిత్రాలు లేక పోవడంతో ఆయనే పూనుకొని, నిర్మాత కె.వి.వి. సత్యనారాయణతో ఈ చిత్రం తెలుగు రైట్స్ కొనిపింప జేశారు. అందులో తాను నటించేటట్లు ఒప్పందమట.

డబ్బింగ్ సినిమాలు కొంటే కాసులు రాల్తాయన్న నమ్మకం!

కొంత కాలంగా కొనుగోలు దారులు మద్రాసుకు రావడం మానేశారు. కాని, ఇటీవల రెండు మాసాలుగా చాలా మంది సూట్ కేసులతో మద్రాసులో దిగుతున్నారు. విషయ మేమిటని ఆరా తీస్తే ఇటు పైన నాలుగు డబ్బులొచ్చేది డబ్బింగ్ చిత్రాల వల్లనే అనే అభిప్రాయం వాళ్లలో ఉన్నట్లు విశదమైంది. ఇందులో కొంత నిజం లేకపోలేదు. 1994 లో "జెంటిల్‌మెన్, ప్రేమికుడు" ఈ సంవత్సరం ఇం... వరకు "బొంబాయి, బాషా" చిత్రా... సెయిట్ చిత్రాలతో పోటీ పడి సూప... హిట్లు అయిన విషయం అంద... తెలిసిందే. కథలోనూ, కథనంలోనూ ... చిత్రాలు కొత్త పోకడలు పోయాయి. మ... చిత్రాలు ఇంకా పాత ఫక్కీలో ... ఉన్నాయి గాని, కాస్త అసభ్యత పాల... ఎక్కు వయిందంతే, అంద... అభిప్రాయమూ ఇదే.

చిత్రసమీక్ష గ్రిద్దలూరు గోపాలరావు

సంకల్పం

చూడచక్కగా వుంది, చూడండి!

చదువుకు తగ్గ ఉద్యోగం చిక్కలేదనే నిరాశ నిస్పృహలతో కృంగి పోకుండా స్వయం కృషితో, ప్రభుత్వం అందించే ఉపాధి కల్పనల సహాయంతో బ్రతుకు మార్గాన్ని చక్కని రహదారిగా తీర్చి దిద్దుకోవచ్చుననే ప్రధానాంశంతో "సంకల్పం" చిత్రాన్ని, ఎ.ఎమ్. రత్నం, నిర్మాతగా, దర్శకుడిగా రూపొందించాడు. ఈ ప్రధానాంశానికి సరైన సందేశం అందించాడు దర్శకుడు. నిరుద్యోగ సమస్యకు తనకు తోచిన పరిష్కారం చూపాడు. ఈ ప్రధానాంశాన్ని, జటిల సమస్యను ఒక మధ్య రకపు ఉమ్మడి కుటుంబానికి జత చేసి ఆసక్తి జనకంగా, ఆహ్లాద కరంగా సాగే కుటుంబ కథా చిత్రంగా మలిచాడు. కుటుంబ వ్యవహారాలకు సంబంధించిన సన్నివేశాలను ఆకర్షణీయంగా చిత్రీకరించాడు. "పెద్దరికం" చిత్రం తర్వాత ఒక ప్రయోజన కరమైన, ప్రతిష్టా కరమైన చిత్రాన్ని నిర్మించా లనుకున్న ఎ.ఎమ్. రత్నం సంకల్పాన్ని ఈ చిత్రం ఈడేర్చింది. అలాగే పరచూరి బ్రదర్సు సన్నివేశాలకు సరితూగే బలమైన సంభాషణలు వ్రాసి, ద్వంద్వార్థాలకు చోటు లేకుండా చేసి కుటుంబ కథా చిత్రానికి తగ్గ స్థాయిలో సంభాషణలు కూర్చాలన్న తమ సంకల్పాన్ని నెరవేర్చు కున్నారు. భువన చంద్ర, వడ్డేపల్లి కృష్ణలు శృతి మించని శృంగారంతో యుగళ గీతాలు వ్రాయాలన్న తమ సంకల్పాన్ని ఈ చిత్రంలో తీర్చుకున్నారు. వీరందరి స్థాయిలో వినోదాన్ని ఆనందాన్ని అందించే మధురమైన సంగీతాన్ని అందిం చాలనుకున్న తన సంకల్పాన్ని సంగీత దర్శకుడు కోటి నెరవేర్చు కున్నాడు. ప్రేక్షకులను గిలిగింతలు పెట్టి తెగ నవ్వించాలను కున్న హాస్య నటులు బ్రహ్మానందం, బాబూ మోహన్, ఎవిఎస్‌లు వారి సంకల్పమూ సాధించు కున్నారు. ఇంత మంది కళాకారులు తమ సంకల్పాన్ని సుసాధ్యం చేసుకున్నప్పుడు, అందుకు తాను తగినా అన్న సవాల్‌తో నవకాంత్ తన కెమరాతో ప్రకృతి సౌందర్యాన్ని, అందాల యుగళ గీతాలను, నృత్య రీతులను కమనీయంగా, రమణీయంగా

కొరవ 10 పేజీలో

ఒక్క అవార్డూ రాకపోవడం తెలుగు వారందరికీ అవమానం

42వ జాతీయ ఉత్తమ చలన చిత్ర పురస్కారాలలో తెలుగు సినిమాలకు ఎన్నడూ లేనంత అవమానం ఎదురైంది. ఇతర భాషా చిత్రాలతో అవార్డుల కోసం పోటీ పడే సత్తా వున్న తెలుగు చిత్రం ఒక్కటి లేకపోయింది. కనీసం ప్రాంతీయ స్థాయిలో అవార్డుకు కూడా ఏ తెలుగు చిత్రానికి అర్హత లేదని జ్యూరీ ప్రకటించడం ప్రతి తెలుగు వాడికి అవమానకరమే. 94 సంవత్సరంలో దరిదాపు నూరు చిత్రాల వరకు నిర్మించిన నిర్మాతలు, దర్శక స్రష్టలు, రెమ్యూనరేషన్ తీసుకోవడంలో అల్లంత ఎత్తుకు ఎదిగి వున్న మన మహానట, నటీమణులు ఈ దుస్థితికి ఏమని సమాధానం చెబుతారో ఎదురు చూడాలి. వాస్తవ ధోరణిలో పరిశీలిస్తే గత యేడాది విడుదలైన తెలుగు చిత్రాల కంటే డబ్బింగ్ చిత్రాలైన జెంటిల్‌మేన్, ప్రేమికుడు అనూహ్యమైన విజయాన్ని సాధించాయి. తెలుగు సినిమాకు ఇటువంటి దుర్దశ రావడానికి కారణాలను విశ్లేషిస్తే చిత్రాలలో పెచ్చు పెరిగిపోయిన హింస, అసభ్యతలని ఒక కోణంలో చెప్పాలి. మరో కోణంలో కథలో పసలేక పోవడం, హీరోల చుట్టూ కథ అల్లుక పోవడం, బాక్సాఫీసులు బద్దలయ్యే ఆలోచనలతో తీసే మసాలా చిత్రాలు ఎక్కువ కావడమేనని చెప్పుకోవాలి.

అసలు ఈ యేడాది జాతీయ అవార్డుల పోటీ కోసం వెళ్లిన 8తెలుగు చిత్రాలు, పోటీ పాల్గొన్న ఇతర భాషా చిత్రాలను పోలిస్తే నక్కకు, నాగలోకానికి వుండే తేడా సామెతను వర్తింప జేయాల్సి వస్తుంది. తెలుగు చిత్రాలలో ఆమె, అన్న, శుభలగ్నం, మేడమ్, నర్తకి, భైరవద్వీపం, ఎర్రసైన్యం బంగారు కుటుంబం చిత్రాలు పోటీకి వెళ్లాయి. ఈ చిత్రాల స్థాయిని బేరీజా వేస్తే అన్న, శుభలగ్నం, భైరవద్వీపం చిత్రాలు కమర్షియల్‌గా విజయ వంతమయ్యాయి. మేడమ్, బంగారు

అల్లూరు రహీం

కుటుంబాలు యావరేజ్ సినిమాలు. నర్తకి చిత్రాన్ని ఎందరు సినిమా హాళ్ళల్లో చూసారో వేళ్ల మీద లెక్క గట్టవచ్చు. ఇకపోతే కాసింత సత్తా వున్నవి ఎర్రసైన్యం, ఆమె- చిత్రాలు. రెండూ సమాజంలో సామాజిక పరిస్థితుల మార్పు ప్రధానోద్దేశ్యంగా నిర్మించ బడ్డాయి. అయితే ఈ రెండు సినిమాల్లో కూడా పలు లోపాలున్నాయి. ఎర్రసైన్యం చిత్రం కథా పరంగా, కథనం దృష్టితో చూస్తే చాలా గొప్ప చిత్రమే. సాంకేతిక విలువల పరంగా చూస్తే అత్యంత అధ్వాన్నంగా వుంది. బహుశా ఈ లోపమే ఆ చిత్రానికి శాపమై వుండవచ్చు. 'ఆమె' చిత్రంలో పెళ్లయిన కొన్ని రోజుల్లోనే భర్తను కోల్పోయిన ఒక యువతి ఈ పురుషాహంకార సమాజంలో పడిన పాట్లను చర్చిస్తుంది. కాని తన జీవితం గూర్చి సరియైన నిర్ణయం తీసుకోక పోవడమనే అంశమే ఆమె వ్యక్తిత్వాన్ని, తరతరాల సాంఘిక నియమాలకు ఎదురు నిలబడలేని బేలతనాన్ని ప్రదర్శించేలా చేస్తుంది. ఈ అంశమే చిత్రాన్ని అవార్డు స్థాయి నుంచి క్రిందికి నెట్టి వేసి వుండవచ్చు. ఎస్వీ కృష్ణారెడ్డి తీసిన శుభలగ్నం చిత్రాన్ని మహిళలు ఎగబడి చూసి వుండవచ్చు. కాని హిందూ వైవాహిక సాంప్రదాయాన్ని కించపరిచే స్థాయిలో పూర్తిగా కమర్షియల్

కొరవ 10 పేజీలో

నెల్లూరు సంగతులు

4పేజీ కొరవ

ర్పినప్పు పత్రికల కెక్కడం మునిరెడ్డికి [illegible]సి నట్లుంది. ఇక నుండి అటువంటి [illegible]లు చేసే కార్యకర్తల భరతం [illegible]టానన్నారాయన. ఒకరి నియోజక [illegible]ంలో మరో ఎమ్మెల్యే గాని, మంత్రి [illegible] పర్యటించాలను కొన్నప్పుడు [illegible]క ఎమ్మెల్యేను తప్ప[illegible]రిగా సంప్ర[illegible]చాలన్నారు. పార్టీప[illegible]గా చేపట్టే [illegible]ర్యక్రమాలకు జిల్లా పార్టీ అనుమతి [illegible]ందుగా పొందాలన్నారు. జిల్లాలో 70 [illegible]కం పంచాయితీలను తమ పార్టీ [illegible]ట్టుకొన్నట్లు నియోజక వర్గాల వారీ [illegible]లను మునిరెడ్డి వల్లించారు.

ఆనం వెంకటరెడ్డి సంతాప సభ

వేణుగోపాల స్వామి కళాశాల [illegible]వ్యవస్థాపక అధ్యక్షులు ఆనం వెంకట రెడ్డి [illegible]ృతికి సంతాప సూచకంగా డిగ్రీ [illegible]శాల జులై 5తేదిన సెలవు [illegible]కటించారు. కళాశాల ప్రిన్సిపల్ శ్రీ [illegible]హెచ్. మోహన్ రెడ్డి అధ్యక్షతన [illegible]రిగిన సంతాప సమావేశంలో పలువురు [illegible]శాల అధ్యాపకులు, సిబ్బంది స్వర్గీయ [illegible]ంకట రెడ్డి గుణ గణాలను [illegible]స్తుతించారు. కళాశాలను ఒక సమగ్ర [illegible]ద్యా సంస్థగా తీర్చి దిద్దడం వెంకటరెడ్డి [illegible]శయమని, ఆ ఆశయ సాధన కోసం [illegible]శాల సిబ్బంది దీక్ష బూనాలని [illegible]న్సిపల్ పిలుపు నిచ్చారు. డిగ్రీ [illegible]శాలలో సర్వోత్తమ ప్రతిభ కనబర్చిన [illegible]ద్యార్థికి వెంకటరెడ్డి పేరిట మెరిట్ [illegible]్కలర్ షిప్పు లివ్వాలని, కళాశాల [illegible]తన భవన ప్రాంగణంలో ఆయన [illegible]గ్రహం స్థాపించాలని సమావేశం [illegible]ర్మానించింది.

స్టేట్ బ్యాంకు డే వేడుకలు

భారతీయ స్టేట్ బ్యాంక్ జాతి[illegible]వలో నాలుగు దశాబ్దాలు పూర్తి [illegible]సుకొన్న సందర్భంగా టౌన్‌లోని [illegible]తేళాన్ పేట శాఖలో వేడుకలు [illegible]రిగాయి. వి.ఆర్. లా కళాశాల [illegible]న్సిపల్ అల్లాడి సుబ్రహ్మణ్యం ముఖ్య [illegible]తిథిగా పాల్గొన్నారు. బ్రాంచి మేనేజర్ [illegible]ం. కళ్యాణ సుందరం తమ [illegible]ధ్యక్షోపన్యాసంలో దేశ ఆర్థిక ప్రగతికి [illegible]ముఖ్యంగా పారిశ్రామిక, వ్యవసాయక [illegible]ంగాల్లో గత 40 సంవత్సరాలుగా స్టేట్ [illegible]్యాంక్ ప్రముఖ పాత్ర వహించినట్లు [illegible]ప్పారు. రిటైర్డ్ బ్రాంచి మేనేజర్ బి.వి. [illegible]ుబ్రహ్మణ్యం మాట్లాడుతూ [illegible]ాతాదారులకు విశిష్టమైన సేవలు [illegible]ందించడం ద్వారా స్టేట్ బ్యాంకు [illegible]్యాంకుల్లో అగ్రగామిగా వుందన్నారు. [illegible]ాంచిలో ఉత్తమ ఖాతాదారునిగా జి.వి. [illegible]మణయ్యను ఎంపిక చేసి [illegible]న్మానించారు. వుద్యోగుల యూనియన్ [illegible]ర్యదర్శి కె. సుబ్రహ్మణ్యం వందనాలు [illegible]ల్లించారు.

లయన్స్ క్లబ్‌కు నూతన కార్యవర్గం

నెల్లూరు లైన్స్ క్లబ్, లయన్స్ [illegible]వా ప్రియ నూతన కార్యవర్గ సభ్యుల [illegible]ప్రమాణ స్వీకారోత్సవం [illegible]తేది [illegible]టౌన్‌హాల్‌లో జరిగింది. క్లబ్ నూతన [illegible]ధ్యక్షునిగా బి. పాండురంగం, [illegible]ర్యదర్శిగా బి. ఉదయభాస్కర రావు, [illegible]శాధికారిగా బి. వెంకటేశ్వర రావుల [illegible]త లయన్ డాక్టర్ గంగాధర రావు ప్రమాణాలు చేయించారు. లయన్స్ క్లబ్ సేవాప్రియ అధ్యక్షురాలిగా బి. ప్రమీలా రాణి, కార్యదర్శిగా పి. అనూరాధ, కోశాధికారిగా సి. సుభాషిణి ఆ రోజే పదవులు స్వీకరించారు. కార్యక్రమంలో లయన్ డిస్ట్రిక్ట్ వైస్ గవర్నర్ యడ్లపల్లి సురేష్, పి. సత్యనారాయణ, పి. ఆనంద కృష్ణ తదితరులు పాల్గొన్నారు. సేవా కార్యక్రమాలు మరింత వేగవంతం చేస్తామని నూతన కార్యవర్గాలు ఈ సందర్భంగా బాసలు చేసాయి.

రోటరీక్లబ్ కార్యవర్గం

నెల్లూరు రోటరి క్లబ్ అధ్యక్షులుగా రిటైర్డ్ మునిసిపల్ కమీషనర్ శ్రీ ఎం. ధర్మారెడ్డి, కార్యదర్శిగా రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ శ్రీ పి. జితేంద్రనాథ్ బాబు పదవీ బాధ్యతలు స్వీకరించారు. 28తేది ఏనుగ సుందర రామిరెడ్డి ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో కార్యవర్గ సభ్యుల చేత డిస్ట్రిక్ట్ గవర్నర్ శ్రీ జె.వి.రెడ్డి పదవీ స్వీకార ప్రమాణం చేయించారు. తొలుత రొటేరియన్ శ్రీ డి. భరత్ కుమార్ రెడ్డి స్వాగతోప న్యాసం చేశారు.

ఆకాశవాణిలో విద్యాప్రసారాలు!

ఆకాశవాణి విజయవాడ కేంద్రం జూలై 3 తేది నుండి ప్రతి రోజూ మధ్యాహ్నం 11 గంటల 40 నిమిషాలకు ఉన్నత పాఠశాల విద్యా కార్యక్రమాలను ప్రసారం చేస్తారు. సోమ, మంగళ, బుధ వారాలలో సైన్సు పాఠ్యాంశాలను, గురు, శుక్ర, శని వారాలతో సోషల్ స్టడీస్ పాఠ్యాంశాలను 8, 9, 10 తరగతి విద్యార్థులకు ప్రసారం చేస్తుంది. అనుభవజ్ఞులైన అధ్యాపకులచే ఈ కార్యక్రమాలు రూపొందించ బడ్డాయి. ఈ కార్యక్రమాలను హైదరాబాద్, కడప, విశాఖ పట్నం కేంద్రాలు రిలే చేస్తాయని. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని స్టేషన్ డైరక్టర్ ఆర్. అనంత పద్మనాభ రావు కోరుతున్నారు.

ఒక్క అవార్డు

9పేజీ కొరవ

విలువలతో నిర్మించారు. అన్న చిత్రంలో అడవుల్లో ప్రశాంతంగా జీవనం సాగిస్తున్న వ్యక్తి జనారణ్యమైన పట్టణంలోకి వచ్చి ఏ విధంగా మారాడన్న విషయం వివరిస్తుంది. చిత్రంలో విపరీతమైన హింస జ్యూరీకి నచ్చి వుండక పోవచ్చు. భైరవ ద్వీపం పాత రాతి యుగం నాటి కథ అయినా టెక్నికల్ విలువలా కాసింత ఊరట కల్గిస్తాయి. మిగతా మూడు చిత్రాలూ బంగారు కుటుంబం, ఉమ్మడి కుటుంబాల్లో సమస్యలు, మేడమ్‌లో ఒక యువకుడు మేడమ్‌గా మారి ఆడవారి సమస్యల పై పోరాడడం; నర్తకి ఒక డ్యాన్సర్ జీవితాన్ని వొలికిస్తుంది.

అవార్డులకు వెళ్లిన పై చిత్రాల స్థాయి ఏమిటో ప్రతి సాధారణ తెలుగు ప్రేక్షకుడికి తెలుసు. అందువల్ల అవార్డులు రాలేదని అతను బాధపడడు. కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టిన నిర్మాతలు, కష్టపడిన దర్శకులు నటించిన నటీ, నటులు అవార్డులనే స్టేటస్ కోల్పోయి నందుకు తెగ బాధపడి వుండవచ్చు. 40ఏళ్లుగా జాతీయ చలన చిత్ర అవార్డులను పొందే స్థాయిలో ఏదో ఒక తెలుగు చిత్రం నిర్మింప బడుతుండేది. ఈసారి పరిశ్రమలో మారిన విలువల వల్ల ఆ స్థాయి కోల్పోయింది. చలన చిత్ర రంగంలోని మహామహులు ఈ విషయాన్ని గుర్తించి జాతి గర్వపడే తెలుగు చిత్రాలను, విజయానికి బాటైన కమర్షియల్ దృక్పథంలోనైనా తీసి 43 జాతీయ అవార్డులలో కొన్నింటినైనా గెల్చుకోవాలని తెలుగు వాడి ఆశ.

సన్మానోత్సవానికి తరలిరండి

డా.జె.వి. సుబ్బరాయుడు

గడకర్రల్లాగా
రోడ్డు కడ్డంగా
సైకిళ్లు పట్టనిల్చి
పోచికోలు కబుర్లు చెప్పుకుంటూ
మిటకరించి చూచే
సివికిస్టులకు

తాము ఆకాశం నుంచి
రాలిపడ్డట్టు భావిస్తూ
వరుసా వావీలేక చీటికి మాటికి
అమ్మలను అక్కలను
బూతుల పాకంలో నానబెట్టె
బ్రహ్మమానస పుత్రులకు

ఎర్రకోకపు ఫైలుకు పల్లిగ్గా
పాపపుసొమ్ము పుచ్చుకొని
పహాళ్వానుల్లాగా భావిస్తూ
రైళ్ళలో చతుర్ముగం
పారాయణంచేస్తూ
నెల జీతంతో సహా తగలేసి
ఇంటికి మట్టిగొడ్తున్న
ధర్మరాజుల్లాంటి ఎన్జీవులకు

ప్రొహిబిషన్ ప్రొహిబిషన్
అని గొంతుచించుకుంటూనే
ఇన్హిబిషన్ చావక
రమ్ములు, జిన్నులు, బీరులు
చీకటి బారులకు చాక్లెట్ల డబ్బాల్లో
తరలించే జాతిశ్రేయోభిలాషులకు

కుర్చీల వేటలో కత్తులు
నూరుకుంటూ
బంధాలను, అనుబంధాలను
రక్తసంబంధాలను
బాంబులు బాలాటల్లో
పణంగా పెట్టుకుంటూ
మారణంహోమాలు,దహనకాండలు
దయతో జరుపుతున్న
కరుణా సముద్రులకు

చదువు 'కొనేందు'కుఅంగళ్లుతెరిచి
లోకల్ టాక్సులతో సహా
ధరలు నిర్ణయించి చీట్లు అతికించి
రకరకాల సైన్సు సీసాలను
ఆర్ట్సు ప్యాకెట్లను
అమ్మకానికి పెడ్తున్న
సరస్వతీ దానప్రియులకు
ఫతేమైదాన్ స్టేడియంలో
ఘన సన్మానం
తరలిరండహో

చిత్రసమీక్ష

9పేజీ కొరవ

సినిమా స్కోప్‌లో కళ్ళకు కట్టి తాను తన సంకల్ప సిద్ధిని పొందానన్న సంతృప్తిని చెందాడు.

హీరోగా జగపతి బాబు ఈ చిత్రానికి బలమైన ఆయువు పట్టుగా నిలిచి తాను ఇంత వరకు పెంచుకున్న ఇమేజీను ఇంకా గొప్పగా పెంచు కోవాలన్న సంకల్పాన్ని ఇందులో దృఢ తరం చేసుకున్నాడు, ప్రముఖ నటి జయసుధ మునిసిపల్ కమీషనర్‌గా, నిరుద్యోగులకు సహాయకారిగా, ప్రముఖ నటులు గుమ్మడి హీరో తండ్రిగా, సత్యనారాయణ హీరోయిన్ తండ్రిగా నటనలో తమ ప్రముఖ స్థానాన్ని బలంగా స్థిరపరచు కోవాలన్న తమ సంకల్పం నెరవేరిందని నిరూపించు కున్నారు.

ఇంత మంది తమ సంకల్పాలను హృద్యంగా సాధించు కున్నా, చిత్రానికి మంచి కథ ప్రాణమని, అలాంటి సజీవమైన కథనం ఈ చిత్రానికి వ్రాయాలన్న సంకల్పం, కథా రచయితలైన పరచూరి బ్రదర్సులో కలుగక పోవటం పెద్ద లోపం. నీరసమైన కథకు, దర్శకుడు వ్రాసుకున్న స్క్రీన్‌ప్లే, దాని మీద నడిపిన కథనం చిత్రానికి మంచి పట్టునిచ్చాయి చూడ బుద్ధి పుట్టిస్తాయి.

మధ్య తరగతి కుటుంబీకుడైన కృష్ణమూర్తి (జగపతి బాబు) ఇంజనీరింగు పాసై, ఉద్యోగం లేక ప్రభుత్వమిచ్చే ఆర్థిక సహాయంతో బిస్కెట్ ఫ్యాక్టరీ ప్రారంభించాలను కుంటాడు. ఆర్థిక సహాయం పొందటంలోను, లైసెన్సు సేకరించటంలోను అనేక ఇబ్బందులకు గురవుతాడు. మునిసిపల్ కమీషనర్ (జయసుధ) కృష్ణమూర్తికి అన్ని విధాలా సహకరిస్తుంది. ఈ వ్యాపారం ప్రారంభంలో కృష్ణమూర్తి ఉమ్మడి కుటుంబంలో చాలా సమస్యలు తల ఎత్తుతాయి. అతని అన్న (చంద్ర మోహన్) అతడ్ని వె నం చేస్తాడు. స్వార్థ పరులు అతని ఫ్యాక్టరీని పడగొట్టించా లంటారు. వీటన్నింటినీ ఎదుర్కొని, ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయంతో ఫ్యాక్టరీ నిర్మించాలన్న తన సంకల్పాన్ని నెరవేర్చు కుంటాడు. ఇదీ కథ.

సినిమా

9పేజీ కొరవ

మరో ఎర్ర చిత్రం

మాదాల రంగారావు మళ్ళీ సినిమా రంగంలోకి దూకేసరికి మరికొన్ని ఎర్ర చిత్రాలు తయా రవుతున్నాయి. అందులో ఎర్రదళం ఒకటి - శివకృష్ణ హీరో. స్పందన, శివపార్వతి, భాస్కర శర్మ, రమేష్ యాదవ్, విలన్‌గా అనంత రామ్ నటిస్తున్నారు. మాటలు: ఏల్చూరి వెంకట్రావు. దర్శకత్వం: కిశోర్ దేశ్‌పాండే.

మరో హిందీ తార

శ్రీ చాముండి చిత్ర పతాకంలో సి. ఉమా మహేశ్వర రావు దర్శకత్వంలో ప్రారంభమైన ఒక చిత్రంలో జగపతి బాబు సరసన దీప్తి భట్నాగర్ అనే బొంబాయి తార నటిస్తోంది.

నర్సింగ్ హాస్పిటల్ పై శ్రీదేవి దావా

దాదాపు నెల రోజుల క్రితం అమెరికాలోని స్లోన్ కెట్టరింగ్ ఆస్పత్రిలో శ్రీదేవి తల్లి చేర్పించ బడింది. ఆమె మెదడులోని ట్యూమర్‌ను ఆపరేషన్ చేసి తీసేయాలి. ఐతే, ఎక్స్‌రేలు తారు మారవడం వల్ల ట్యూమర్ ఉన్న వైపు కాకుండా మరో వైపు పొరబాటున శస్త్ర చికిత్స జరిగింది. అందుకని ఆసుపత్రి పై దావా వేయడానికి శ్రీదేవి నిర్ణయించింది దాదాపు 25 మిలియన్ డాలర్లు నష్ట పరిహారం కింద రాబట్టు కేసు పెట్టడానికి శ్రీదేవి ప్రయత్నిస్తోంది.

"ఆడాళ్లా.. మజాకా?"

ముత్యాల సుబ్బయ్య దర్శ కత్వం వహించిన పై చిత్రం జులైలో విడుద లవుతుంది. ఊహ, సత్య నారాయణ, ఆలీ, శ్రీకన్య, గాయత్రి, సుధాకర్, బ్రహ్మానందం, ఎ.వి.ఎస్., వేలు, చలపతి రావు నటించారు. కథ: ఊర్వశి, మాటలు: సాయినాథ్, సంగీతం: వందేమాతరం శ్రీనివాస్.

50 ఏళ్ళ క్రితం

3 పేజీ కొరవ

ముత్తుకూరు సముద్ర ప్రాంతంలో తేలిన ఓకు కొయ్య అంతర్థానమైన సందర్భంలో వరకవిపూడి కరణాన్ని అక్షరాలా సస్పెండు జేశారు. మా రేవు నుండి మైనంపురం రేవుకు చేరిందని ముత్తుకూరు డిప్టి తహశీలుదారుకు రిపోర్టు చేశాను టపాబుక్కులో కూడా దాఖలా వున్న [illegible] ఆ కరణం [illegible] '[illegible] [illegible] [illegible]'[illegible]

* * *

[illegible] ఆ [illegible] గారి [illegible] [illegible] చ్చందన [illegible] అడ్మిషన్‌లో [illegible] బాగుంటుంది

* * *

కలెక్టరు గారూ! [illegible] ఎక్కడ జూచినా [illegible] దుమ్ముకొట్టు విపరీతంగా కనిపిస్తుంటే కారణ మేమండి? నాల్గు రోజులుంటె ఉలుకు బట్టి పోతుంది. ఈ కట్టె జబ్బు రకం. ధరగూడా పోలీస్. మంచి రకం బయటకు పంపి, జబ్బు రకం టవున్‌కు సప్లయి చేస్తారనే వదంతికి యిది సరిపోతున్నది. మళ్లి వీరినే హోల్‌సేల్ డీలర్లుగా పెట్టడమనేది సుతరాం మేము వప్పుకోని మాట.

* * *

నెల్లూరు మునిసిపాలిటీ కొక సలహా: కొత్తహాల్లో తరచు నాటకాలు వేస్తున్నారు. రిజర్వుడు క్లాసులో కూర్చున్న వారికి బొత్తుగా గాలి లేక ఉడికి పోతున్నారు. ఇరు ప్రక్కల పెద్ద వాకిళ్ళు గాని, కిటికీలు గాని పెట్టించుటకు పంకాలు వేయించుటకు హెల్తు శాఖ వారు శ్రద్ధ బుచ్చుకోమని కోరుతున్నాము.

-విమర్శకుడు

జమీన్‌రైతు
సంవత్సర చందా రూ. [illegible]
అర్ధసంవత్సర చందా రూ. 5[illegible]
విడిప్రతి రూ. 2/-

భారత రైతాంగ విప్లవానికి ప్రథమ వైతాళికులు రామానాయుడుగారే!

గతవారం కొరవ

నేను లేచా, చీకటి భాగాల్లో నుండి కరతాళాలు మ్రోగినాయి, ఎంతెంతో చెప్పినా.

ఈ జమీందారులు, యీనాటి కాల మహోత్సవమును గుర్తించి, రైతాంగం యొక్క బాధలు నివారిస్తారా, సరి; శిస్తులు తగ్గించి, అశాస్త్రీయ వసూళ్లు మానుకొని, అటవీ అపరాధపు జరిమానాలు తొలగించి, రైతులను తమ సోదరులుగా చూడ నేర్చుకుంటారా సరి. లేకుంటే, యీ జమీందారీ సిస్టమ్ రద్దు కావాలంటామన్నా! బ్రిటీషు వారిని యీ జమీందారులు నమ్ముకొని, రైతులను రచ్చ కీడుస్తారా? కూలీలను బలవంతంగా, తమ వేట వినోదాలకు బానిసలుగా తోలు కెళ్ళుతారా? ఎవ్వరైనా పెద్ద మృగాల వాతబడితే, ఆ చచ్చిన వారికి, నష్ట పరిహారం లేదు గదా, దహన క్రతువులనైనా జరుపరా? ఇట్టి క్రౌర్య పాలనం, బ్రిటీషు వారికి అండగా వుండడమా? ఈ రెండు పెత్తనాలు పోవలసిందే, పోతాయి" అని గర్జించినా.

ముందున్న వారికేదో భయం. క్రమంగా కొందరు పోతున్నారు. అది గమనించి, నాయుడు గారు లేచి, "ముందు కాలము రైతుదేనన్నా; నిదురించక నీ వందు పాల్గొన రారన్నా" అన్నారు, ఆ సభ అలాంటి ఆశాజ్యోతి వెల్గిన సాగించితిమి.

అదే, భారత దేశంలో, జమీందారీ పెత్తనానికి, పర్మనెంటు సెటిల్‌మెంట్ రద్దుకు నాంది పాట! అదే, భారత రైతాంగ విప్లవమునకు ప్రారంభదశ! దానికి ప్రథమ వైతాళికులు రామానాయుడు.

ఆ సభ కబుర్లు నిప్పు ఎల్లాగా ఆంధ్ర దేశమంతటా జమీందారీ రైతు యువకులు, వ్యవహర్తల హృదయాల్లో విప్లవ జ్యోతులను వెల్గించినవి. [illegible]తో కాలం నుండి అతి నిరంకుశంగా బ్రిటీషు వారి అధికారము తమ హస్తగత [illegible]గా పెత్తనం సాగిస్తున్న [illegible], పర్లాకిమిడి, పిఠాపురం, మునగాల, నూజివీడు, చల్లపల్లి రాజాలు, మహారాజాలు రైతుల పై ఎన్నెన్నో కట్టడులు సాగించ మొదలిట్టినారు. ఐనా, ఆ బొబ్బిలిలో సాలా వారు, ముక్త్యాలలో కరణాలు, చల్లపల్లిలో ఘంటసాల వారు, నూజివీడులో కొల్లివారు, ఇబ్రహీం పట్నం వారు కోర్టులలో, జమీందారీ శాసన వ్యతిరేక చర్యల పై కేసులు యెంతో కాలం నుండి సాగిస్తూనే వున్నారు. వారివి వ్యక్తిగత వ్యాజ్యాలనే భ్రమతో, మిగతా రైతులు వారికి తోడుగా నిల్చుండలేదు. మా వెంకటగిరి సభ, విచారణ కమిటీ కబుర్లు, మా నాయుడు, మా శంఖపు మోతలతో, రైతులలో రోజా రోజుకు కలకలం కల్గించాయి. ఇక వ్యక్తిగత వ్యాజ్యాల వల్ల రైతులకు రక్షణ కల్గించ లేమన్నాం; ఇది మందితో కూడిన వ్యవహార మన్నాం. అందరం కూడి, మొత్తంగా, "కలకాలం నుండి రైతులను త్రొక్కి వేస్తున్న జమీందారు లెవ్వరు? అనాడు మొగలుల తాబేదారులు, ఈనాడు బ్రిటీషు వారి పేష్కషు జమాదారులు. ఎందుకు రైతులు యింకా వొక్కొక్కరుగా బాధపడాలి?' అంటున్నాం. మా యిద్దరి ప్రబోధన రైతాంగ హృదయాలను చలింప జేస్తున్నది.

మా సమావేశాలు అమృత కలశాలు

ధైర్యం పుంజుకున్నారు నాయుడు గారు. మా కందరికీ, కనకమ్మ గారి యిల్లు ఆఫీసు, ఆశయాలకు ఆకరము, ఆలోచనలకు ఆలయం! ఆమె మా కందరికి వుత్సాహం కల్గించు మాటలు, ఆమె చుట్టూ చేరి, అంద చందాల నందించు కవీంద్రులు మాకు కొంగ్రొత్త శక్తులు అందించుతూ వుండేవారు.

"ఆమెకేమి, ఆస్తిపాస్తులంతా పోగొట్టుకొని, జమీందారు పై కక్ష సాధించాలని యీలాగా వీరందరినీ ప్రోత్సహిస్తూ వున్నారు. తనలాగే ఇతరులు గూడా దివాళా కోరులు కావాలని యిదంతా" అనే వారెందరో.

"ఆమె ధోరణి అది కానే కాదు. తనకు, తన కుటుంబానికి కల్గిన బాధలే, వేలకొలది జమీందారీ రైతు కుటుంబాలకు కల్గుచున్నవి గనుక, తన అనుభవాన్ను నుసరించి, అలాంటి దుర్గతి యితరులకు కూడా కల్గరాదని ఆమె ఆశయం" అని భారతి దేవి గ్రహించిరి. అందుకే కనకమ్మ గారిని గౌరవించిరి. అలాగే, మేమంతా వారి చుట్టూ చేరేవారం, ప్రతి టూరు పూర్తి కావడంతోటే మా అనుభవా[illegible] ఆమెతో కలిసి చర్చించుకొనే వారం! ఆ సమావేశాలు అమృత కలశాలు.

రాష్ట్ర జమీందారీ రైతు మహాసభ

1931 బొంబాయిలో, అఖిల భారత కాంగ్రెసు కమిటీ సమావేశం. రెండో రౌండు టేబులు సభకు మహాత్ములే స్వయంగా వెళ్ళుతారు. కరాచీ కాంగ్రెసులో మేమంతాకూడి, జవహరు నాయకత్వం క్రింద సుభాష్ సవాలు మా కందరికీ చురక లందిస్తూ వుంటే, ప్రజాసామాన్యం, అందునా గ్రామీణ ప్రజలు, రైతులకు, కూలీలకు రక్షణకై, రానున్న స్వరాజ్య మందెట్టి ప్రాథమిక హక్కు లుండాలో వివరిస్తూ చార్టరు తయారు చేసితిమి. దాన్ని శ్రీ ప్రకాశ్ వగైరాలు బొంబాయిలో చర్చకు తెస్తారు. అంతకు ముందే, జమీందారీ

జమీన్‌రైతుతో ఆచార్య రంగా అనుబంధం- జ్ఞాపకాలు!

రైతుల కెట్టి రక్షణలు కావాలో నిర్ణయించు కోవద్దా? కనుక నాయుడు గారు, రాష్ట్ర రైతు సభ యేర్పరచా లన్నారు. కటిక నేని వారు వెంకటగిరికి దాన్ని ఆహ్వానించారు. ఎప్పటి నుండో, కళ్ళికోట రాజాను యెదిరిస్తూ, మద్రాసు కౌన్సిలులో ప్రతి పక్ష నాయకులలో వొకరైన, విశ్వనాథ దాసుగారిని ప్రారంభకులుగా, నన్ను అధ్యక్షులుగా పిలిచిరి. రాజకీయ సభకు, సత్యమూర్తి అసమాన ప్రత్యర్థి నాయకులు, ప్రముఖ కాంగ్రెసు వ్యక్తి, దేశోద్ధారక నాగేశ్వర రావు వచ్చిరి; జమీందారు బెదరిపోయి, అప్పటి హోం మంత్రి ఉస్మాన్ సాహెబు సహాయం అర్థించి సభలను నిషేధిస్తూ 144 సెక్షను ప్రయోగించిరి.

అప్పుడు చేయుదగినదియేమి? ఎందరికో ఆందోళన, చేరిన వేలాది రైతులలో కలకలం, ఎందరికో అదే ప్రథమం, జైలుకు పోవలసివచ్చే సభ, పోలీసు లాఠీలు, అరెస్టుల నెదుర్కో వలయు సవాలు, తిరిగి యిళ్ళకు ఎందరు పోగలరో - అన్నీ భయాలే.

రాజకీయ సభల పై ఆంక్షలేదు. అది జరిగినది. సత్యమూర్తి, నాగేశ్వర రావు, జమీందారుల దురాగతాల గురించి ప్రజలకు వుద్రేకం కల్గునట్లే పల్కిరి. దేశ స్వాతంత్ర్యం కొరకై ప్రజలు త్యాగం చేయుటకు ప్రోత్సహించిరి. దేశానికే స్వాతంత్ర్యం కోరితే, ఆ దేశ ప్రజల్లో ప్రధాన భాగస్వాములైన రైతులకు జమీందారులు సంకెళ్లు వేస్తే, వూరుకుండ గలరా అని రైతులను అడిగారు రామానాయుడు!

ఐనా, రైతులను లాఠీలకు గురి చేయుట మంచిది గాదను కున్నాం! జైళ్ళకు నాయకులం, ప్రచార కులం, దస్కతులు చేయుగల వారిని పంపుటకు తయారైనారు. కనుక, పోలీసు సూపరింటెంటెంటుకు మా సభ జరుగునని కబురు చేశాం! ఎచ్చట, ఎప్పుడు అని వారికి చెప్పలా! అన్ని బజారులలో, యిళ్ళ గేటులలో పోలీసులే.

రాత్రి కటికనేని వారి ఆవరణలో జరిపితిమి. మేమందరం వుపన్య సించితిమి, తీర్మానాలు అంగీకరించిరి. సభ వృత్తాంతమంతా ఆ రాత్రి, తిరిగి ప్రొద్దుటా పోలీసులకు, కలెక్టరుకు, మద్రాసు దినపత్రికలకు, తంతి [illegible] పోస్టు ద్వారా, ఫోను ద్వారా, [illegible] ద్వారా తెల్ప[illegible]ము.

ఎవ్వరెవ్వరం 144 సెక్షన్ను ధిక్కరించ[illegible] వివరించినాము. ప్రథమంగా నేను, రెండో వారు రామానాయుడు, వారి వెంట కటికనేని సోదరులు, అలాగా ఆబాల గోపాలం తిరుగుబాటు దారుల మయ్యాము.

మరునాడు పత్రికల్లో, మా సభ ప్రప్రథమంగా భారత దేశంలో 'మాకొద్దు జమీందారీ పెత్తనం, పర్మనెంటు సెటిల్‌మెంట్ పోవలసిందే' అనే తీర్మానం, మారు మ్రోగి పోయింది.

స్వరాజ్యం రైతులు, కూలీల కోసరం. రాళ్ళ కొరకు కాదు. స్వరాజ్యపు భారతావనిలో జమీందారులకు తావుండరాదు. అడవులు, చెరువులు, నదులు, తదితర నీటి వనరులు, వనాలు ప్రజలందరివిగా ప్రభుత్వానికి చెందాలన్నా న్నేను.

అంతే, అలా వుంటే స్వరాజ్యం కావాలన్నారు నాయుడు గారు. విశ్వనాథ దాసు గారు 'సరే' నన్నారు. ఐతే యిదంతా 'శాంతి యుతంగానే సాధించుదాం' అనుకున్నాం అందరం. ఆ తీర్మానానికి ప్రాణం పోసింది నాయుడు, వారి 'జమీందారీ రైతు' పత్రిక, అందలి సంపాద కీయాలే. అప్పుడు ఆనందించిరి శ్రీమతి కనకమ్మ! తమ కుటుంబం పొందిన కష్టాల అగ్ని నుండి యింతటి బ్రహ్మాస్త్రం వచ్చినందులకు ఆమెకు తృప్తి! మా అందరితో ఆనందించిరి. మాకు లాయరు సలహాలు అందిస్తున్న శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య, మద్రాసు కౌన్సిలులో గొప్ప చర్చలు, తద్వారా, జమీందారు లందరికీ భయకంపాలు; వేర్వేరు జమీందారులు పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్లను పెట్టుకొని, తాము రైతులను శోషింప చేయడంలేదు, అ శాస్త్రీయ శిస్తులు, ఫీజులు, అపరాధాలు వసూలు చేయడం లేదు, తమ శిస్తులు భరించ రానంత హెచ్చుగాదు అంటూ, తమ చెరువులు, నీటి వనరులు బాగు చేయబడు చున్నవంటూ పత్రికా ప్రచురణల ప్రారంభించిరి.

అందువల్ల రైతుల ప్రబోధాలు రాష్ట్రమంతటా కొంత తగ్గు చుండినవి. అది అంతా రామానాయుడి ప్రచార ప్రధాన మేనని భారతి దేవి.

తీర్థంపాడు సభ- సత్యాగ్రహ నిర్ణయం

అనాటి మహరాజ కుమారుడు తొందర పాటి పెత్తందారు. గనుక మా సభలలో స్థానిక రైతులకు పెత్తనం వహించిన పెట్లూరు గోవింద రెడ్డి, వారి బంధువులు, పెద్దలు చెంచు రెడ్డి పై కక్ష బూనిరి. వారి ప్రాంతాల అడవులలో, వారి పశువుల మేత, తిరుగాడడం నిషేధించిరి. గ్రామాల అటవీ నిర్బంధాలు, ఆఖరుకు, వంట చెరకుకై కర్ర, కొమ్మ కొట్టుకోరా దనిరి. ఈ కక్ష సాధింపు నెదిరించాలని నాయుడు రైతుల ప్రబోధించిరి. మందు కొచ్చిరి గోవింద రెడ్డి గారు. నన్ను తమ ప్రత్యేక సభకు రప్పించిరి.

(స్వర్ణోత్సవ సంచిక నుంచి - పునర్ముద్రితం)

(కొరవ పై వారం)

మంచి పరిశ్రమ

2పేజీ కొరవ

షేర్ మార్కెట్ బలహీనంగా వుంటుందని అంచనా వేస్తే, ఐడిబిఐ షేరు ధర అలాట్‌మెంట్ పూర్తయి, లిస్టింగ్ కాగానే రు. 150 లు మాత్రమే వుంటుందని భావించాలి.

అయితే బ్యాంకులలో ఫిక్సెడ్ డిపాజిట్ చేసుకొనే వారు, రెండేళ్ల వరకు ఓపిక పట్టె గల్గిన వారు ఈ షేరుకు దరఖాస్తు చేయవచ్చు. బ్యాంకు వడ్డీ కంటే అధిక రాబడి ఖచ్చితంగా వస్తుంది. దరఖాస్తు కనీస మొత్తం రు. 3250 లు మాత్రమే.

షేర్ మార్కెట్ - దుస్థితి మారలేదు!

బదలా విధానం తిరిగి ప్రవేశ పెడతారన్న వదంతుల ఆధారంగా కొద్దిగా పుంజు కొన్నట్లు కన్పించిన షేర్ మార్కెట్ తిరిగి యధా స్థితికి వచ్చేసింది. 5 తేది బొంబాయి, సెన్సెక్స్ ఇండెక్స్ 3164.46 పాయింట్లకు పతనమై పోయింది.

రుణభారం

2పేజీ కొరవ

నెలల్లో ఈ అప్పుల స్వీకారం ఇందులో పదో వంతు కూడా లేదు.

ఈ రుణ భారానికి తోడు, [illegible] ప్రభుత్వం పలు సబ్సిడీ పథకాలు ప్రకటిస్తున్నది. కొత్తగా ప్రకటించిన ఎరువుల సబ్సిడీకి చాలా డబ్బు కావాలి. బైజరీ బిల్లులు, ఇతర ప్రభుత్వ ఖర్చులు, అప్పుల చెల్లింపుకు ఇప్పటి కిప్పుడు కేంద్ర ప్రభుత్వానికి 23 వేల కోట్లు కావాలి.

పబ్లిక్ సెక్టార్ పరిశ్రమల షేర్లు అమ్మి డబ్బు దండుకోవాలన్న పథకం షేర్ మార్కెట్ అస్తవ్యస్త పరిస్థితి వల్ల బెడిసి కొట్టింది. ఇప్పుడా షేర్లు అమ్మలేరు.

డబ్బుకు ఇంత కట కట లాడిపోతున్నా బడ్జెట్‌లో పాటు 5 వేల కోట్లకు మించడం లేదని ఆర్థిక మంత్రి మన్మోహన్ సింగ్ చెప్తుండడమే వింత, విచిత్రము.

-డాక్టర్ ఎ.దుర్గాప్రసాద్

మద్యంకిక్కు

మొదటి పేజీ కొరవ

క్రషింగ్ మొదలవు తుంది. ఇప్పటికే పేరుక పోయి మురుగు వాసన కొడుతున్న మొలాసిస్‌ను ఎలా వదిలించా లన్న ప్రశ్నకు సమాధానం దొరకటం లేదు. మొలాసిస్‌ను గనుక ఉపయోగించక పోతే చాలా ఫ్యాక్టరీలు నష్టాల పాలవుతాయి. కేవలం మొలాసిస్ అమ్మకాల వల్లనే బతికి బట్టకడుతున్న సహకార చక్కెర ఫ్యాక్టరీలు చాలా వున్నాయి. మొలాసిస్ వినియోగం లేకపోతే ఆ భారం రైతుల పై పడక తప్పదు. టన్నుకు కనీసం 35 రూపాయల్ని తగ్గించక పోతే గిట్టుబాటు కాదని చక్కెర ఫ్యాక్టరీల యాజమాన్య లంటున్నా దీని పై ప్రభుత్వం ఏమి నిర్ణయం తీసు కుంటుందో తెలీదు - ఉరుమురిమి రైతుల పై పడినా ఆశ్చర్య పోవల్సిన పనిలేదు.

నువ్వు లేకున్నా నీ నవ్వు వినపడుతూనే వుంటుంది-
నీ రూపం మా మనసుల్లో నిల్చిపోతుంది!



1995 జూన్ 30తేది అమెరికాలో అకాల
మృత్యువుకు అసహాయంగా ఆహుతై పోయిన

డాక్టర్ పి.రామచంద్రారెడ్డి

స్మృతికి అశ్రుతర్పణం అర్పిస్తున్నాము. ఒక
అందమైన కలలా మా కళ్ల ముందు మెదలి
అదృశ్యమై పోయినా, ఆ నవ్వులు చిందే సుందర
రూపం జీవిత కాలం మా కనుల ముందు
సజీవంగానే వుండిపోతుంది; మా గుండెలలో
శాశ్వతంగా నిల్చిపోతుంది.

పి. లక్ష్మి నరసారెడ్డి
తండ్రి

పి. వసుంధరమ్మ
తల్లి

పి. అపర్ణ
భార్య

మా కంటికి వెలుగై
మా ఇంటికి దీపమై
కలకాలం నడిపించాల్సిన వాడివి
కనురెప్ప ఆర్పే తృటిలో
కానరాని సుదూర లోకాలకు
కనుమరుగై వెళ్లిపోతే
ఆ చీకటి భరించేదెట్లా?
ఈ శూన్యం పూరించేదెవరు?
నువ్వు తిరిగి రావాలని,
నీ నవ్వు మళ్లీ వినాలని
ఏ దేముడికి మొక్కితే
మా మొరాలకిస్తాడు?

ఉత్తరక్రియలు

ఉత్తరక్రియలు 1995 జులై 12తేది బుధవారం
దామరమడుగులోని మా స్వగృహంలో జరుగును.
తెలియజేయడమైనది
పి. లక్ష్మి నరసారెడ్డి

Edited, Printed and Published by Nellore Dolendra Prasad at Zaminryot Press, Offset Printing at Nayagara Paper Products (I) Ltd